ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 643

Telephone . 4343

122430

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	పేపెంట్ ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

100% టెరిలిన్ సూటింగులకు, షర్టింగులకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు
గవర్నరుపేట • విజయవాడ.

సంపుటి 8 :: సంచిక 85 | విజయవాడ, సెప్టెంబర్ 25, 1967 సోమవారం | 6 పేజీలు :: 12 పైసలు

ఆంధ్రప్రదేశ్‌లో 64 పురపాలక సంఘాల ఎన్నికల ముగింపు

బందరు, నిడదవోలు పట్టణాలలో ప్రశాంతంగా, చురుకుగా పోలింగ్

విజయవాడ సెప్టెంబర్ 24—

ఆంధ్రప్రదేశ్‌లో 64 మునిసిపాలిటీలకు నేడు ఎన్నికలు జరిగినవి. పోటీలు మొత్తంమీద తీవ్రంగానే వున్నట్టు ఇక్కడకు చేరిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

పోలింగ్ చాలాచోట చురుకుగా జరిగింది. కొన్ని ప్రాంతాలలో నూటికి 80-90 వరకు కూడా ఓట్లు పోలయినట్టు తెలుస్తున్నది.

కాంగ్రెసు పార్టీ ఈ ఎన్నికలలో అధికారయుతంగా పోటీ చేయడం లేదు. అయినా కొన్నిచోట్ల కాంగ్రెసు వారుం దరూ తీవ్రంగా పోటీ జరిగినట్టు తెలుస్తున్నది.

బందరు

బందరు, సెప్టెంబరు 24— ఇక్కడ మునిసిపల్ ఎన్నికలలో పోలింగు ప్రశాంతవాతావరణంలో జరిగినది. శాంతి భద్రతలపరిరక్షణకు దీటుగా అమలుపర్చారు. అభ్యర్థులు తమ బోటరను పోలింగ్ కేంద్రాల వద్దకు తీసుకురావడంలో పోటీలుపడ్డారు. కొన్నిచోట్ల తెల్లవారుఝామునే క్యూలలో ఓటర్లు నిలబడ్డారు. నేటి తెల్లవారుఝామున వర్షం కురుం. పోలింగు మొదలైనది. పోలింగుమందకొడిగా సాగినప్పటికీ 80-70 శాతం ఓట్లు పోలైనవి.

అన్ని వార్డులలోను అభివృద్ధిదలలో పోలింగు కార్యక్రమం జరిగినది. ఏవార్డులో ఎవరు వచ్చారు చెప్పుకుండా వుండలేం. పరిస్థితులు అందరికీ ఆశ్చర్యకరంగా వుంటాయి. 4 నుండి 11 వార్డుల ఫలితాలకే సం ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.

ఎక్కువగా నుంచి చిన్నకారులు అధిక సంఖ్యలో వచ్చి ఓటర్లను చేరవేస్తున్నాయి. మాజీ చైర్మన్ శ్రీ పన్నాల వేణుగోపాలరావు, ప్రత్యర్థి శ్రీ గుడివాడ వెంకట్రన్నయ్య శెట్టి గారి మధ్య జరిగిన పోటీకి తలలెత్తి చూడడానికి ఆసక్తితో ఇతర ప్రాంతాల నుండి వచ్చారు.

సోమవారం ఉదయం నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. ఈ నాడు జరిగిన ఎన్నికల ఫలితాలు, అప్పు పూర్తి సమాచారం జరగలేదని అంటున్నారు. మిన్న జరిగిన జనరల్ ఎన్నికల అనేకాలు యిం కాదల్లారినందున ప్రతి వార్డులోను ఇంత తీవ్రంగా పోటీలు జరిగినవి.

నిడదవోలు

నిడదవోలు, సెప్టెంబర్ 24—నిడదవోలు మునిసిపల్ ఎన్నికలలో చురుకుగాను, ఎక్కువగాను పోలింగ్ జరిగింది. ఆదివారం దాదాపు 80 శాతం ఓట్లు పోలయ్యాయి.

పోలీసు అధికారులు 15 వార్డులలో మరి అన్ని పోలింగ్ కేంద్రాలను చూశారు. అవసరమైన అన్ని చోటుల్లో ఇద్దరు పోలీసులు కాపలా వున్నారు. అన్ని వర్గాలలోను పోటీ తీవ్రంగా వున్నది.

యు. పి. ప్రభుత్వం పతనం సంభవమా!

ఎస్. ఎస్. పి. వల్ల ఏర్పడిన ప్రమాదస్థితి తొలగింపుకు జరిగిన చర్చల వైఫల్యం

లక్నో, సెప్టెంబర్ 24—

భూమిశిస్తు తగ్గించాలన్న తమ కోర్కెను అంగీకరించని పక్షంలో ప్రభుత్వం నుంచి వైదొలగగలమని సంయుక్త సోషలిస్టు పార్టీ నిర్ణయించినందువల సంయుక్త విధాయక్ దళ్ ప్రభుత్వానికి ఏర్పడిన ప్రమాదం తొలగింపుకు నిన్న అయిదు గంటలపాటు జరిగిన చర్చలు విఫలమయ్యాయి.

రాష్ట్రంలో 6.5 ఎకరాల వరకు చిన్న కమతాలపై భూమి శిస్తును సగం మాత్రమే వసూలు చేయాలని ఎస్. ఎస్. పి. కోరగా, ఈ విధంగా శిస్తు రెమిషన్ ఇచ్చే కార్యక్రమంలో పెక్కు చిక్కులున్నందున ఈ ఖరీఫ్ సీజన్ నుంచి శిస్తు రెమిషన్ ఇవ్వడం అదరణ సాధ్యంకాదని ప్రభుత్వంలోని ఇతర పార్టీలు విజ్ఞప్తిచేశాయి.

ఈ సమస్య విషయమై పార్టీ లెజిస్లేటర్లకు తగిన ఆదేశాలు ఇచ్చే నిమిత్తం లక్నో నగరు రెండవ తేదీన లక్నోలో సమావేశం కావలసిందిగా కేంద్ర పార్లమెంటరీ పార్టీని ఎస్. ఎస్. పి. ఆహ్వానించింది.

నిన్న జరిగిన సంయుక్త విధాయక దళ్ కార్యవర్గం, సమస్యను సంతృప్తికరం సంయుక్త సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ అధ్యక్షత వహించారు.

భూమిశిస్తు రెమిషన్ అమలులో ఇమిడివున్న పాదకబాధకాలను గురించి రెవిన్యూ మంత్రి శ్రీ ఉదిత్ నారాయణ్ శర్మ కూలంకషంగా వివరించారు.

చండీఘర్ సమస్య విషయంలో ప్రధాని మధ్యవర్తిత్వం

హరియానా మంత్రివర్గం వైముఖ్యం

చండీఘర్ సెప్టెంబర్ 24—పంజాబు హరియానా, హిమాచల్ ప్రదేశ్‌ల మధ్య వివాదాల పరిష్కారానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి మధ్యవర్తిత్వం గురించి హోంమంత్రి శ్రీ నందా చేసిన ప్రతిపాదన హరియానా రాష్ట్ర ప్రయోజనాలకు దోహదంగా వుండదన్న అభిప్రాయాన్ని నిన్న ఇక్కడ జరిగిన హరియానా మంత్రివర్గ సమావేశంలో వ్యక్తం చేయడం జరిగింది.

సమావేశం ముగిసిన పిదప ముఖ్యమంత్రి రావు వీరేంద్రసింగ్ పత్రికలవారితో మాట్లాడుతూ శ్రీ నందా ప్రతిపాదన విషయమై ఇంకా ఎట్టి నిర్ణయం గైకొనలేదని తెలిసినప్పటికీ, ప్రధాని ఇందిర మధ్యవర్తిత్వం గురించి మంత్రులలో ఎవ్వరూ సముఖంగా లేరని మంత్రివరం నుండి అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

నేపాల్‌లో చైనా సాంకేతిక నిపుణులు

ఖట్మండు, సెప్టెంబర్ 24—చైనా నిర్మిస్తున్న ఖట్మండు-పోఖారా రహదారిలో పని చేయడానికై మరొక ఎనిమిది మంది చైనా సాంకేతిక నిపుణులు ఇక్కడికి వచ్చారు. ఈ రోడు నిర్మాణంలోను, ఇతర ప్రాజెక్టులలోను నేపాల్‌లో 40 మంది చైనా సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు.

కేంద్ర మంత్రివర్గంలో టి. టి. కె. కు స్థానం?

ఈ విషయమై ఇప్పుడేమీ చెప్పజాలనని ఢిల్లీ పత్రికా గోష్ఠిలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ సెప్టెంబర్ 24—

కేంద్ర మంత్రివర్గంలో శ్రీ టి. టి. కృష్ణమాచారిని చేర్చుకొనే అవకాశాలున్నవా అని పత్రికలవారు నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని ప్రశ్నించగా, ఇప్పుడేమీ చెప్పజాలనని ప్రధాని సమాధానమిచ్చారు.

శ్రీ టి. టి. కృష్ణమాచారిని మంత్రివర్గంలో చేర్చుకొనే విషయం గురించి శ్రీ దినకర్ సింగ్‌తో కాని లేదా శ్రీ కృష్ణమాచారితో కాని తాను చర్చించలేదని ప్రధాని శ్రీమతి గాంధి స్పష్టం చేశారు.

మంత్రివర్గ పునర్నిర్మాణం సమస్య

మంత్రివర్గ పునర్నిర్మాణం గురించి పలువురు ప్రశ్నించగా, వర్షాలన్ ముగిసేదాకా దీని తిరిగినావడం జరిగిందని. అందువల్ల అన్ని విషయాలు జాగ్రత్తగా పరిశీలించవలసి వుంటుందని ప్రధాని అన్నారు. అయితే మంత్రివర్గ పునర్నిర్మాణం జరిగే పక్షంలో అందరికీ త్వరలోనే తెలపడం జరుగుతుందని ప్రధాని తెలియజేశారు.

తూర్పు యూరప్ దేశాల సందర్శనకు ప్రధాని బయలుదేరే ముందుగా మంత్రివర్గ పునర్నిర్మాణం గురించి ఒక ప్రకటన వెడలడగలదా అని ఒక విలేకరి ప్రశ్నించగా, పరిస్థితిని గురించి సావధానంగా పరిశీలించవలసి వున్నదని శ్రీమతి గాంధి చెప్పారు.

"వియత్నాం పట ఇండియా విధానంలో మార్పు లేదు"

వియత్నాంపట్ల ఇండియా అవలంబిస్తున్న విధానంలో ఎట్టి మార్పు వుండబోదని ప్రధాని చెప్పారు.

వింహళంలో అధికార పర్యటనను ముగించుకొని ప్రధాని ఇందిర నేటి మధ్యాహ్నం ఇక్కడకు తిరిగి వచ్చారు. వింహళం పర్యటన ముగిసన పిదప కొచ్చిన్ గోవాలలో కూడా ప్రధాని ఇందిర పర్యటించారు.

వచ్చిన వెంటనే పత్రికలవారితో మాట్లాడుతూ, విదేశాంతర విషయమై ప్రస్తావించబడినదాడి పరిష్కరణ జరగకుండా ఎట్టి చర్యలు గైకొనడం సాధ్యంకాదని శ్రీమతి ఇందిర స్పష్టంచేశారు. ఏదో ఒక పరిష్కారం సాధించడానికే అంతా కృషి చేస్తున్నట్టు వివరించారు.

ఉప రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, మంత్రివర్గంలోని సీనియర్ మంత్రులు, ఎఐసిసి పార్టీ పెంటు సభ్యులు, కేంద్ర ప్రభుత్వ అధికారులు, అమె కుమారుడు శ్రీ సంజీవ్ తదితరులు ప్రధానికి పాలం విమానాశ్రయంలో నేటి మధ్యాహ్నం స్వాగతం చెప్పారు.

జైపూర్‌లో 114 సెక్షన్ విధింపు

నలుగురి అరెస్టు

జయపూర్, సెప్టెంబరు 24 — స్థానిక పాలిటెక్నిక్ విద్యార్థుల సమ్మె కారణంగా కోటా ని రెండు ప్రాంతాలలో 144 సెక్షన్ ప్రవేశపెట్టారు. విద్యార్థులు నాలుగు రోజులుగా సమ్మె జరుపుతున్నారు.

144 వ సెక్షన్ ఉత్తర్వును దిక్కరించినందుకు ఇద్దరు విద్యార్థులతో సహా నలుగురు వ్యక్తులను నిన్న అరెస్టు చేశారు.

45 శాతానికి బదులు 35 శాతం మార్కులకే ఉత్తీర్ణులను చేయాలని, ఈ మధ్యకాలంలో ప్రవేశపెట్టిన పరీక్ష పలితాలను కూడా సవరించాలని విద్యార్థులు కోరుతున్నారు.

తంతి ఉపాలాళాళ వాయులయేం రం. న్యూఢిల్లీల మధ్య పరారీ టెలిఫోన్ పద్యూట్ నుంచ్ ఏర్పాటు చేశారు.

ప్రభుత్వ ధాన్య సేకరణ నిర్ణయం

అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ నాగిరెడ్డి విమర్శ

హైదరాబాద్, సెప్టెంబర్ 24— పేద లక్షిత ఉన్నుల ఆహార ధాన్యాలను సేకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ టి నాగిరెడ్డి పిల్లల ఆట్లా విరించారు. ధాన్య సేకరణ జరిపే ప్రధానపాత్ర ఆవిధిని హెచ్చిగలదని ప్రభుత్వ వ్యయం పెరుగగలదని అయిన హెచ్చరించారు.

ఆహార కార్పొరేషన్ ఏజెంట్లు మార్కెట్టులో ధాన్యం కొనడానికి రేట్లు నిర్ణయించడం నందున అవినీతి పెరిగే అవకాశ మున్నదని శ్రీ నాగిరెడ్డి అన్నారు.

ప్రభుత్వం పోలీసుల అత్యాచారాలను, గుండాగిరిని ప్రోత్సహిస్తున్నదని, ప్రభుత్వానికి ఈ విషయమై ప్రతిపక్షాల వాయకులు ఎన్ని మెమొరాండాలను అంద చేసినా ఎటి చర్య తీసుకోవడం లేదని పై పెచ్చు వారికి రక్షణ ఇస్తున్నదని శ్రీ నాగిరెడ్డి విమర్శించారు.

కేంద్ర మంత్రివర్గంలో కొన్ని వైళ్లు రద్దు

బాలాసోర్‌లో విద్యార్థుల ఆల్లర్ల కారణంగా

కలకత్తా సెప్టెంబర్ 24 — నేటి తెల్లవారు హౌరా నుంచి బయలుదేరవలసి వున్న పూరీ ప్యాసింజర్, మద్రాసు ఎక్స్‌ప్రెస్ బండ్లను ఆగ్నేయ రైల్వే వారు రద్దు చేశారు.

నిన్న పాయంత్రం నుంచి జరుగుతున్న విద్యార్థుల ప్రదర్శనకారణంగా బాలాసోర్‌లో పర్యవసించిన ఎర్రత్తి ఏమీ మెరుగు పడనందువల్ల ఈ చర్య గైకొన్నారు.

నేటి రాత్రికి హౌరా చేరవలసిన మద్రాసు-హౌరా డీలక్స్ ఎక్స్‌ప్రెస్‌ను ఖరగపూర్‌నుంచి టటిలా మరి బాలాసోర్ మార్గంనుంచి మళ్ళించారు.

నిన్న హౌరానుంచి బయలుదేరిన మద్రాసు మెయిలును తిరిగి ఖర్గపూర్‌కు రప్పించారు.

నేడు హౌరా బయలుదేరవలసి వున్న లేక, నిన్న హౌరాలో బయలు దేరిన ఇతర మెయిలు బళ్ళను, ఎక్స్‌ప్రెస్ పాసింజర్ రైళ్ళను రద్దుచేయడంగాని, విడదీసేవన్‌లో మార్గమధ్యంలో కంట్రోల్ చేయడం గాని జరిగిందని పత్రికా ప్రకటనలో వివరించారు.

పరిస్థితిలో మార్పులేని పక్షంలో మరికొన్ని రైళ్ళను నిలిపివేయ వచ్చునని రైల్వే అధికారులు విడుదల చేసిన ప్రకటనలో వివరించారు

విద్యార్థుల పికెటింగ్ కొనసాగింపు

బాలాసోర్, సెప్టెంబర్ 24 — బాలాసోర్ స్టేషన్ వద్ద రైలుమార్గంపై విద్యార్థుల పికెటింగ్ కొనసాగుతున్నది. దీనివల్ల తూర్పు కోస్తా రైల్వేలో గత రాత్రి నుంచి రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగింది.

అయితే, నిన్న పోలీసులకు, విద్యార్థులకు ఘర్షణ జరిగిన బాలాసోర్‌లో పరిస్థితి నేడు ప్రశాంతంగానే వున్నట్టు పోలీసువర్గాల వారు వెల్లడించారు.

పటణంలో ఆల్లర్లు జరిగిన ప్రాంతాలలో నేడు ప్రశాంతంగానే వున్నట్టు పోలీసువర్గాల వారు వెల్లడించారు.

దేశసమైక్యతకు "జైహింద్" నినాదం

మార్గావో గోవా సెప్టెంబరు 24— భారతీయ సమైక్యతకు వివాదంగా 'జైహింద్" వినాదం వుండాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు.

నిన్న ఇక్కడ సోర్ట్స్ స్టేడియంకు ప్రారంభోత్సవం జరిపిన పిదప ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ, 'జైహింద్" వినాదాన్ని బిగ్గరగా తమతోపాటు ఉచ్చరించవలసిందిగా ప్రజలను శ్రీమతి గాంధి కోరారు.

"జైహింద్" వినాదాన్ని సుభాస్ చంద్రబోస్ ఇచ్చారని, తన తండ్రి స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ ఈ వినాదాన్ని దేశంలోని అన్ని ప్రాంతాలకు వ్యాప్తి చెందించారని శ్రీమతి గాంధి అన్నారు.

ఆస్ట్రేలియా గోధుమ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24—వర్షిమ ఆస్ట్రేలియా నుంచి 315.2 ఉన్నుల గోధుమ మరో భారత నౌక "చెన్నైపెడుమై"తో నెల 29న కాండ్లా రేవు ను చేరుకుంటున్నది. ఆస్ట్రేలియా భారత దేశానికి కానుకగా ఇచ్చిన 150 వేల ఉన్నులలో ఇది భాగము. 144 వ సెక్షన్ ప్రవేశపెట్టారు

వర్ధమాన దేశాల వాణిజ్యం అభివృద్ధి

-శ్రీ దినేష్‌సింగ్ సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 — కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్ ప్రసంగంలో సంపన్న, వర్ధమాన దేశాల మధ్య పెరుగుతున్న వ్యత్యాసాలను నివారించడం అత్యావసరమని నే డిక్కడ స్పష్టంచేశారు.

ఇటి కృషివి సాధించకపోతే ప్రపంచంలో సుస్థిర శాంతి నెలకొనడం అసంభవమని, వర్ధమాన దేశాలు ఎదుర్కొంటున్న క్లిష్టసమస్యలను పరిష్కరించడం అసాధ్యమని శ్రీ దినేష్‌సింగ్ హెచ్చరించారు.

రేపు బాంకాక్‌లో ప్రారంభంకానున్న ఆసియా దూరప్రాచ్య ప్రాంతపు వర్ధమాన దేశాల వాణిజ్య మంత్రుల మూడు రోజుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం నేడు ఇక్కడి నుంచి బయలుదేరి వెళ్ళినందు పాలం విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ శ్రీ దినేష్ సింగ్ ఈ విషయాన్ని తెలియజేశారు.

వర్ధమాన దేశాల విదేశ వాణిజ్యం పెంపొందించడానికి వీలుగా ఎగుమతులప్రణాళికలను తొలగించాలని సంపన్న దేశాలను శ్రీ దినేష్‌సింగ్ కోరారు.

వర్ధమాన దేశాలు తమ ఆర్థిక వనరులను వినియోగంలో చెల్లించడానికి అంగీకరించాలని కూడా ఆయన సూచించారు.

ఈ సమస్యలన్నీ బాంకాక్ సమావేశంలో పరిశీలనకు రాగలవని ఆయన తెలిపారు.

ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యాన ద్వితీయ వాణిజ్య మహాసభ జరగడానికి ముందు ఆసియా, దూరప్రాచ్య ప్రాంతంలోని వర్ధమాన, సంపన్న దేశాల వాణిజ్య మంత్రుల సమావేశం ఏర్పాటు కాగలదని ఆయన చెప్పారు.

శ్రీ ఫకరుద్దీన్ అలీ అహమ్మద్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 — భారత పారిశ్రామికాభివృద్ధి మంత్రి ఫకరుద్దీన్ అలీ అహమ్మద్ రేపు కామన్వెల్త్ సహకారాల స్టేట్ మంత్రి జార్జి థామస్‌తో సమావేశమవుతారు.

"పికింగ్ ధోరణిని ఊహించడం కష్టం"

సిక్కిం సరిహద్దు పరిస్థితిని జాగత్తగా గమనిస్తున్నట్టు ప్రధాని ఇందిర వెల్లడి

పనాజీ సెప్టెంబర్ 24—

చైనా ధోరణిని గురించి ఇతమిద్దంగా తేల్చి చెప్పడం కష్టమని, సిక్కిం సరిహద్దులోని సానిక సంఘర్షణలు పెద్ద యుద్ధానికి దారితీయగలవా అన్న విషయాన్ని ప్రభుత్వం జాగరూకతతో గమనిస్తున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నే డిక్కడ వెల్లడించారు

గోవానుంచి ఢిల్లీకి బయలుదేరడానికి ముందుగా కాలోలోని రాజ్ నివాసిలో పత్రికలవారితో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ ప్రస్తుతం దేశవ్యాప్తంగా సమైక్యతాభావం అధికంగా వున్నదని, ప్రజలంతా ఎక్కువ బాధ్యతలున్నాయని ప్రధాని చెప్పారు.

"ప్రజాభిప్రాయాన్ని నిర్లక్ష్యం చేయడం జరగదు"

ప్రజాస్వామ్య ప్రభుత్వంవున్న దేశంలో కూడా ప్రజాభిప్రాయాన్ని నిర్లక్ష్యం చేయడం జరగదని ప్రధాని శ్రీమతి గాంధి అన్నారు.

"ఒకసారి ప్రజాభిప్రాయాన్ని కోరినప్పుడు, ప్రజలు చేసిన నిర్ణయానికి ఎట్టుబడి వుండాలి" అని ఆమె చెప్పారు.

మహారాష్ట్రతో గోవా విలీన సమస్యను తోసిపుచ్చుతూ జనవరి నెలలో జరిగిన ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన నిర్ణయం తుది నిర్ణయంగా భావిస్తున్నారా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీమతి గాంధి నైజంగా అన్నారు.

కేంద్రం నుంచి తగిన సహకారం లభ్యం కావడం లేదని గోవా ప్రభుత్వం ఫిర్యాదు విషయమై ప్రస్తావించి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఇదే ఎదంగా ఫిర్యాదు చేస్తుంటాయని, సహకారం లేకపోవడం ఇందుకు కారణం కాదని ప్రధాని అన్నారు.

రాష్ట్రాలు వ్యాయయుతమైన కోర్కెలు అనేకం వుంటాయని. అయితే వనరులు చాలా పరిమితంగా మాత్రమే వుండడం వల్ల వాటిని సర్దుబాటు చేయవలసి వుంటుందని ఈ కారణంగా రాష్ట్రాలకు అపోహలు కలుగవచ్చునని ఆమె వివరించారు.

గత సంవత్సరం ఆహారం కొరత వల్లను, దుర్భిక్ష పరిస్థితుల వల్లను దేశం గడ్డుపరిస్థితిని ఎదుర్కొన్నదని ఈ పరిస్థితి త్వరలో తొలగిపోగలదని తాము ఆశిస్తున్నామని ప్రధాని చెప్పారు.

కొంకణి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చే విషయమై ప్రస్తావించి, ఈ సమస్యను పరిశీలించవలసి వున్నదని అన్నారు.

గోవా, యానాం కేంద్రంగా అభివృద్ధిచేయవచ్చునని, అయితే ఇందుకు స్థానిక ప్రజలు కూడా కొంత కృషి చేయాలని ప్రధాని సూచించారు.

తనకు హార్దిక స్వాగత మిచ్చినందుకు గోవా ప్రజలకు ప్రధాని కృతజ్ఞత తెలిపారు.

గోవానుంచి ప్రధాని ఢిల్లీ పయనం

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తదుపరి ఇక్కడ నుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు.

కారుప్రమాదంలో మద్రాసు మంత్రికి గాయాలు

మద్రాసు సెప్టెంబర్ 24 — మద్రాసు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ కడణానిధికి నేటి ఉదయం టిండివనం, విలిపురం మధ్య ఒక కారు ప్రమాదంలో ముఖం మీద, తల మీద స్వల్పమైన గాయాలు తగిలాయి. ఆయనను టిండివనం ఆసుపత్రికి తీసుకొని వెళ్ళారు.

శ్రీ కడణానిధి ప్రయాణం చేస్తున్న కారు ఎదురుగా వస్తున్న ట్రాక్టరుతో ఢీకొనడంవల్ల ఈ ప్రమాదం జరిగింది. డ్రైవరుకు తీవ్రమైన దెబ్బలు తగిలాయి. ఎదురుకి కూడా స్వల్పమైన గాయాలు తగిలాయి.

కేంద్రమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి బ్రిటన్ పర్యటన

న్యూఢిల్లీ సెప్టెంబర్ 24— కేంద్ర ఉక్కు గనులశాఖ మంత్రి డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి అక్టోబరు అయిదవ తేదీ నుంచి ఎదిరోజులపాటు బ్రిటన్‌లో పర్యటిస్తారు. బ్రిటిష్ స్టీల్ కార్పొరేషన్ వంటి పరిశ్రమల నిర్వహణ విధానం గురించి, కార్మిక యాజమాన్య సంబంధాలను గురించి డాక్టరు చెన్నారెడ్డి పరిశీలిస్తారు.

దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీ విస్తరణ విషయమై కూడా ఆయన బ్రిటిష్ స్టీల్ కన్సార్టియంతో చర్చలు జరపవచ్చు.

ఫస్ట్ ఇన్నింగ్స్‌లో మైసూరుచే ఆంధ్ర 68 పరుగులకు

దక్షిణ మండలం రంజీ ట్రోఫీ రెండవరోజు ఆట టీ స్కోరు

హైదరాబాద్, సెప్టెంబర్ 24 — మైసూరు, హైదరాబాద్ జట్టుల మధ్య నే డిక్కడ జరుగుతున్న దక్షిణ మండలం రంజీ ట్రోఫీ మ్యాచ్ రెండవ రోజు ఆటలో టీ విరామసమయానికి మైసూరు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో ఆంధ్ర ఎలెవెన్ నష్టానికి 68 పరుగులను సాధించింది.

నిన్న రాత్రి నగరంలో కుండపోతగా వర్షం కురిసినందువల నేడు లంచ్ సమయం వరకు ఆటను ప్రారంభించడానికి వీలులేక పోయింది.

లంచ్ తరువాత ఎనిమిది నిమిషాలకు ఆట ప్రారంభమైనది.

ఇండోర్‌లో ప్రశాంత స్థితి

ఇండోర్, సెప్టెంబర్ 24—నిన్న విద్యార్థుల ఆల్లర్ల కారణంగా ఇండోర్ నగరంలో విధించిన 18 గంటల కర్ఫ్యూను వెనక్కి ఉదయం ఆరు గంటలకు ఎత్తివేయడంతో నేడు తిరిగి నగరంలో ప్రశాంతస్థితి నెలకొన్నది.

ఒక్క సంఘటన మినహా ఎక్కడా ఏవిధమైన సంఘటన జరగలేదు. ఒక బోటు గతరాత్రి పోలీసులు ఒక కారా రిపైన, మరొకవ్యక్తిపై దాడి చేశారు.

ఈ సందర్భంగా అధ్యాపకులపై దాడి చేసిన ఒక కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారు.

నిన్నటి సంఘటనలలో మొత్తంమీద 60 మంది పోలీసులు నిలుగురు విద్యార్థులతో సహా 70 మంది గాయపడినట్టు పోలీసులు తెలియజేశారు.

విద్యార్థులకు ప్రభుత్వం ఉత్తర్వు

గత రెండు రోజులుగా నగరంలో జరిగిన విద్యార్థుల దౌర్జన్య చర్యలను గురించి పరిశీలన జరుపవలసిందిగా మధ్య ఎడేశ్ ప్రభుత్వం ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసుకు ఉత్తర్వు చేసింది.

1967 సెప్టెంబర్ 25 సోమవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
భాద్రపద బహుళ షష్ఠి
షష్ఠి సా 9.22 రోహిణి సా 4.48
వర్జ్యం : ఉ 8.10 నుంచి 9.58 వరకు
,, రా 10 44 ,, 12.26 ,,

1967 సెప్టెంబర్ 26 మంగళవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
భాద్రపద బహుళ సప్తమి
సప్తమి సా 10.22 మృగశిర రా 6.16
వర్జ్యం : రా 2.59 నుంచి 4 39 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

ధాన్య సేకరణ

కడచిన రెండేళ్లుగా దేశాన్ని పీడించిన అనావృష్టి మొత్తంపై తొలగిపోయింది వర్షాలు బాగా పడ్డాయి.

ఉత్తర భారత రాష్ట్రాలలో వంట పొలాలకే కాక, పట్టణాలకు కూడా ముప్పు వాటిల్లేటంతగా అతివృష్టి తరిసింది. నదులు పొంగి లక్షలాది ఎకరాలను ముంచివేశాయి.

మరికొన్ని చోట్ల, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ జిల్లాలలో అనావృష్టి కొనసాగుతున్నది దుర్భిక్ష పరిస్థితులు కొనసాగుతున్నాయి.

విశేషమేమి. కాని, స్థూలంగా చూస్తే, ఈ ఏడాది మొత్తంపై సంతృప్తినే కలిగిస్తున్నది. వర్షపాతం కడచిన రెండేళ్ళకంటె బాగా వుండడంవల్ల, వ్యవసాయోత్పత్తి ఆశాజనకంగా వుండబోతున్నది.

1964-65 సంవత్సరంలో వ్యవసాయోత్పత్తి గరిష్ఠ స్థాయిని చేరుకున్నది. 1967-68 సంవత్సరంలో ఉత్పత్తి అంతకంటె హెచ్చుగానే - సుమారు 9 కోట్ల టన్నులపై చిలుకు-వుండగలదని ఆశాభావం. వ్యవసాయ శాఖవారు అంచనా వేశారు.

కడచిన రెండు సంవత్సరాలలో ఒక ఏడాది 104 లక్షల టన్నులు, ఇంకొక ఏడాది 90 లక్షల టన్నులు ఆహారధాన్యాలను విదేశాల నుంచి మనం దిగుమతి చేసుకోవలసి వచ్చింది. మన ఆర్థిక వ్యవస్థ కారుమారై పోవడానికి ఇదే ప్రధాన కారణం వ్యవసాయోత్పత్తుల కొరత, అధికధరల ప్రభావం మిగిలిన అన్ని వస్తువుల ధరలపై ప్రసరించి మన అంచనాలన్నీ తలక్రిందులై పోయాయి.

ఈ ఏడాది ఉత్పత్తి ఆశాజనకంగా వుండడం వల్ల ఆర్థిక వ్యవస్థను పునరుజ్జీవింపజేయడానికి మనకు చక్కని అవకాశం లభించింది. దీన్ని మనం సద్వినియోగం చేసుకోవలసి వుంది.

దిగుమతులను పూర్తిగా నిలిపివేయగల స్థితికి మనమింకా రాలేదు కాని, కడచిన రెండేళ్ళలో జరిగిన స్థాయిలో దిగుమతులు అవసరం లేదు. అయితే, ఇంతమాత్రంలో మన కర్తవ్యం తీరిపోతుందని భావించకూడదు. ఉత్పత్తి ఆహారధాన్యాలను ధరలను అదుపు చేయడానికి ఒక సాధనంగా వినియోగించుకోవాలి.

ఇందుకు అదనపు ధాన్యాలను పూర్తిగా సేకరించాలి వ్యవసాయ ధరల కమిషన్ మొన్న ఖరీఫ్ పంటకు సంబంధించిన నివేదికను సమర్పిస్తూ ఈ ఏడాది మొత్తం 80 లక్షల టన్నుల ధాన్యాలను సేకరించాలని లక్ష్య నిర్దేశం చేసింది వీటిలో 20 నుంచి 30 లక్షల టన్నులవరకు నిల్వ చేయాలని సూచించింది.

ఖరీఫ్ పంట బాగానే వుంటుందను కొన్నప్పటికి రాబీ పంట సంగతి ఇప్పుడే అంచనా వేయడం కష్టం. కనుక, ముమ్ముందు ఎట్టి అవాంతర పరిస్థితు లేర్పడినా తట్టుకొనడానికి వీలుగా ఈ ఓధమైన నిల్వలు ఎంతైనా అవసరం.

ఈ వారంలో ముఖ్యమంత్రులు ఢిల్లీలో సమావేశమై ధాన్యసేకరణకు సంబంధించిన నిర్ణయాలు చేయనున్నారు వ్యవసాయ ధరల కమిషన్ ఏ రాష్ట్రం ఎంత సేకరించాలనేది కూడా నిర్దేశించింది. ఆంధ్రప్రదేశ్ పదిలక్షల టన్నులు సేకరించాలని తనకు తానే ఒక శాస్త్రీయ నిర్ణయానికి వచ్చింది. మిగులు, తరుగు అనే భేదం లేకుండా అన్ని రాష్ట్రాలు సేకరణ కృషిని తీవ్రం చేసినప్పుడే ఈ ఏడాది అధికోత్పత్తి జరిగిన దాని ఫలితం దేశానికి దక్కుతుంది.

పాడి పంటలు

"తెల్ల బంగారపు గనులు" మూతబడతాయా?

ఆంధ్రదేశంలో వరి శనగలు చెప్పుకోతగ్గవి లేవు. పోనీ వ్యవసాయమైనా అతి ఉన్నదశలో వుందా అంటే అదికూడా లేదనే చెప్పుకోవాలి. పశ్చిమ బెంగాలుకంటె తక్కువగా మనం నియ్యం ఉత్పత్తి చేసినా, ఆ పశ్చిమబెంగాల్ నుంచి త్రిందవున్న కేరళవరకు మనమే నియ్యం సరఫరా చేయాలి-"మనది మిగులు రాష్ట్రమనే మనం చీర వీగుతున్నాం.మన రాష్ట్రంలో కిలో నుంచి నియ్యం రూపాయికి దొరికినా, దొరకకపోయినా, అది అట్లుండనీయండి.

రైతు అంటే ఒక "దద్దమ్మ"గా చూస్తున్నాయి. రాష్ట్రప్రభుత్వం, కేంద్రప్రభుత్వం చెప్పే మాటలు కోటలు దాటినా, చేసేపనులు కనీసం పూరిగుడిసె దాటడం లేదు. అధికంగా వందే వంగడాలు పైరు

శ్రీ
"కృషికార్"

జేయాలి" అంటూ ఎలుగెత్తి చాటుతున్నారు. అంత వరకు మంచిదే; మరి ఆ వందించిన ధాన్యానికి, లాభసాటి ధరవచ్చే మార్గమేమైనా ఆలోచించారా? ఎంతమంది రైతులు-పంటకొన్న, మొక్కకొన్నలు తైచంగనేటివ్ వరి పండించి, మార్కెట్ లక్షించక. అలాగే నదులను విలకట్టుకుని కూర్చున్నారు. ఎంతో ఆందోళన చేస్తేగాని తైచంగనేటివ్ వరి ధాన్యానికి ఒక ధర అంటూ నిర్ణయించలేదు. ప్రభుత్వం అంతకుముందు ఆ ధాన్యం పండించిన రైతుకు బహిరాయిదారూపాయలు తక్కువే ముట్టాయి ఎంతమంది రైతులు పొగాకు పండించి, ఆ సరుకు నిరుపయోగకాక, ఇంకా అప్పులమీద బ్రతుకుతున్నారో ప్రభుత్వానికు తెలియదా?

ఇక, కృష్ణా, గోదావరి జిల్లాలలో గత సంవత్సరం దాదాపు 60 వేల ఎకరాలలో వరి కోసిన తర్వాత కే పి 216 ఎస్ ప్రతి పండించారు. కిలో ప్రతి ధర రెండు రూపాయలనుంచి రూపాయి 25 పైసలకు తగ్గిపోయింది. కొనేవారు లేరు. దాదాపు కొట్టన్నర కిలోల ప్రతి రైతుల ఇండలో ముడుగులోంది. పైపెచ్చు గత సంవత్సరం (ప్రభుత్వం పుణ్యమా అంటూ ఎక్కువగా రసాయనిక ఎరువులు అందజేయడం మూలంగా) రసాయనిక ఎరువులను ఎక్కువగా వేశారు. పైరు బ్రహ్మాండంగా పెరిగింది. పూత, పిందెమీద వున్న సమయంలో మార్చి 18 నుంచి 25 వరకు నిరవకుండా అవాంతరంగా కురిసిన వర్షాలకు పైరు దెబ్బతినిపోయింది. తత్ఫలితంగా పగటికి పగం కూడా దిగుబడులు రాక రైతులు దిగులువడిపోయారు. ఎకరాకు దాదాపు రు 500 ల వరకు అప్పుపెట్టి, పండిన అర్థ ఎంబడ కూడా వరిమైన ధర లేక, కొనేవారు లేక, అలా రైతుల ఇండలో నడిచుంటే తాలాంటి రాష్ట్రంలో వ్యవసాయం ఉన్నదశలో ఉందని గప్పాలు కొట్టుకుంటే లాభమేమిటి? పరిగా ఏటి పరపాలక ఎమ్మిగనూరు ప్రాంతంలో ముమ్మరంగా పండించబడుతున్న "సీ అయిలెండు" ప్రతికి కూడా యిదేగతి పట్టబోతున్నది.

పూర్వ చరిత్ర

భారతదేశం నుంచి పాకిస్తాన్ వేరుపడడంతో పొడుగుపోడ ప్రత్తికాలను పండించే విస్తీర్ణం పాకిస్తానులోకి పోయాయి. మన దేశంలో ఆ పంట లేకుండాపోయింది. మన బట్టల మిల్లులకు కావలసిన అతి సన్నని నూలును తయారుచేయడానికి అవసరమైన పొడుగుపోడ ప్రత్తి ప్రతియేటా 70 కోట రూపాయల విలువగల ఎనిమిది లక్షల బేళ్ళను మనం యితర దేశాలను చిదిగుమతి చేసుకుంటున్నాం. ఈ విదేశీమారక ద్రవ్యాన్ని

"తెల్ల బంగారం" మోస్తున్నామగదా అని సంతోషమా?

తగ్గించడానికే మన ప్రభుత్వాలు అదినుంచి పొడుగుపోడ ప్రత్తిరకాలయిన కే 216 యస్. సీ అయిలెండులను పండించాలని ప్రోత్సాహపరచాయి ఈ విషయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ అనన్యమైన కృషిని సాగించింది. ప్రత్తి విస్తరణ కార్యక్రమాలను అమలుపరచడానికిగాను ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటుచేసింది. వారందరి పుణ్యమా అంటూ మన ఆంధ్రదేశంలో "తెల్ల బంగారపు గనులు" ముళ్ళంగా కృష్ణా, గుంటూరు గోదావరి జిల్లాలలోను, అటుతుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతంలో ఎమ్మిగనూరు ప్రాంతంలోను వెలిశాయి. రైతులకు క్రిమిసంహారక మందులు, పత్తనాలు వర్షాధీ మీద సరఫరాచేస్తూ వచ్చారు. రసాయనిక ఎరువులను ఉపకాలంలో అందజేసే ఏర్పాట్లు చేస్తూ వచ్చారు. ఈ విధంగా "పొడుగుపోడ ప్రత్తి" ఉత్పత్తి దేశావసరాలకు సరిపడినంతగా పండించ కలిగే సన్నుకం. స్థానిక రైతులకు కలిగించడానికి ప్రభుత్వ వ్యవసాయోద్యోగులు కృషి చేశారు. అందుకు వారికి ధన్యవాదాలు.

మరి రైతులు వ్యవసాయ శాఖవారి సంహారప్రకారం ఈ విధంగా ప్రత్తిని పండిస్తే ఆ ప్రత్తి విదురలయ్యే నని ఎవరు చేస్తారు? అసలే ప్రత్తి-మార్కెటు సౌకర్యాలు సరిగా లేవు. మన ఆంధ్రదేశంలో మన ప్రత్తికి కొనివేయగల సరిపడిన మాలమిల్లులు లేవు. మన ఆంధ్రదేశం పైపెచ్చు ప్రత్తిమంచి గింజలు తీసేసి ధారీజిన్నింగు మిల్లులు లేవు. ఆ ప్రత్తినాలమంచి నూలుతీసే నూలు మిల్లులు లేవు. అలాంటప్పుడు "ప్రత్తి పండించండి" అని అడిగితే ఈ రోజున "రూ రూ మన వన్నా" అని అలిలాపే రైతు ఎవరూ వుండరు. ఈ సంవత్సరం ఎంతో క్రమశిక్షణతో కార్యక్రమం వేల కూలిపోబోతున్నది. "ఈ సంవత్సరం ప్రత్తి ఎడంచిన వాడి పిలిపం మూడ మూడదు" అన్నట్టుగా వుంది. వట్టి వాస్తవికత.

ప్రస్తుత కర్తవ్యం

ప్రభుత్వాన్ని ఏదగొట్టాలని విమర్శ లైవున్న ప్రతిపక్ష రాజకీయ ఫార్టీలు ఎలాగో అలాగా భూమి శిస్తు విలువను పెంచ చేయించి. రైతుల దగ్గరనుంచి గొట్టాదగట్టి అదనపు శిస్తును వసూలు చేయాలని తహతహపడే ప్రభుత్వం రైతుల స్థితి తెలుసుకొనే పరిస్థితిలో లేదు. ఈ ప్రత్తి పంటకు గమక ఆంధ్రదేశంలో మార్కెటింగ్ సౌకర్యాలు ఏమవెంటనే కలుగజేయకపోతే కలగబోయే ప్రమాదమేమంటే.(1)పొడుగుపోడ ప్రత్తిపండించడం అరగదు. ఇతరదేశాలనుంచి కొట్టాలి దూపాయలు వెచ్చించి. దిగుమతిచేసుకొనాలి.

(2)మన్నందు ఈ ప్రత్తి పండించే విస్తీర్ణం ఎక్కువయితే ప్రత్తిపని విక్రయించుకునే నూలు మిల్లులు. జవుళి మిలులు మన రాష్ట్రంలో నెలకొల్పుకునే అవకాశాలున్నాయి. అప్పుడవి పూర్తిగా లేకుండా పోతాయి.

3. ఈ ప్రత్తి కూడా వరి పండించిన తర్వాతనే పండిస్తున్నారు. దీని అకాలు వరి పంటకు మంచి పచ్చి రొట్టగా పనికొస్తాయి. ఆ విధంగా వరి దిగుబడులు కూడా ఎక్కువవుతున్నాయి. ఇక ఈ అధిక వరి దిగుబడులు తగ్గిపోవచ్చు.

4. ఈ ప్రత్తి పైరు ఎనిలేని కాలంలో అనేక వేల వ్యవసాయ కూలీలకు పని కల్పిస్తోంది ఇక ముందు పని లేక వేసవిలో ఈ కాలంలో వ్యవసాయ కూలీలు పస్తుపడుకోవాలి.

5. ఈ సారి వ్యవసాయ శాఖ మరేదయినా యిలాంటి కార్యక్రమం తాలూకు సలహాలివ్వడానికి వస్తే - ఆ సలహాలను రైతులు పాటించకపోగా వైపెచ్చు ఆ అధికారులను "తమి కొడతారు దగ్గరకు రాకుండా."

మరి ఈ క్లిష్ట సమస్యనుంచి బయటపడేదెలా?

ప్రస్తుతం ప్రతి ఉత్పత్తిదార్లకు పథకాలు సంహారాలు పనిచేస్తున్నాయి. అలాగే మార్కెటింగు సౌకర్యాలు కూడా ఏర్పడి పనిచేస్తున్నాయి ఇవి ఈ వ్యాపారాన్ని చేపట్టాలంటే అర్థిక స్థోమత లేకుండా వున్నాయి. అదుకనవి. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ క్రింది సూచించిన కార్యక్రమాన్ని అమలుపరచాలి. అలా అమలు పరిచేటట్లు రైతులు ఆందోళన చేయాలి రైతు బాంధవుడని పేరు పొందిన మన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి, వారి సహచరులు, సహకారశాఖ మంత్రి - ఈ విషయంలో తమ శక్తి సామర్థ్యాలు చూపించాలి. కేంద్రప్రభుత్వంచేత ఒప్పించి తగు సహకారాన్ని రాబట్టాలి.

(1) జిన్నింగు ఫ్యాక్టరీలు సిద్ధపరచి ఏర్పాటుచేయాలి.
(2) ప్రతి తాలుకా నుంచి నూనెతీసే మిల్లులను ఏర్పాటు చేయాలి.
(3) రైతుల దగ్గర వున్న ప్రతి కిలో కనీసం కిలో రు 1.75 పైసలు చొప్పున కొనేటట్టుగా ఏర్పాట్లు చేయాలి.

ఈ పై మూడు కార్యక్రమాలు ఉత్పత్తిదార్ల సొసైటీ చేయవలిగినే అందు కనుక మనకు డబ్బుమే (మహా అయితే పాతిక (25, లక్షలు అవుతుంది) అవుగా కాని. నష్టిదీగా కాని ఇవ్వాలి. ఆంధ్రప్రభుత్వ మోయిస్తుందో, కేంద్రంతో యిస్తుందో, మరోకరిచేత యిస్తున్నందో మన కనవసరం.

4. మందు వచ్చే సంవత్సరాలాలు ప్రతి ధర యివుడి నిర్ణయించాలి.

5. ఆ సందిన పంటను వెనువెంటనే కొనేటట్టుగా తగు మార్కెటింగు సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. అందుకు గ్యారంటీ ప్రభుత్వం యివ్వాలి. ఇవి చేయకపోతే మన "తెల్ల బంగారపు గనులు" మూతబడిపోతాయి. దీనివలెంతో నష్టం రైతులు ఆందోళన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలుపరిచేటట్టు చూడాలి.

పర్వమాన దేశాలకు ఆర్థిక సహాయం

ఉదారంగా ఇవ్వాలని, పారిశ్రామిక దేశాలకు ప్రపంచబ్యాంకు నివేదికలో సూచన

వాషింగ్టన్ సెప్టెంబర్ 24—

వర్ధమాన దేశాలకు సులభ షరతులపై ఎక్కువ సహాయాన్ని అందజేయాలని, వాని అభివృద్ధికి తోడ్పడేలా వ్యాపార విధాన సలహాను పారిశ్రామిక దేశాలు సడలించాలని ప్రపంచం బ్యాంకు వార్షిక నివేదికలో వివరించారు.

ఈ నెల ప్రారంభంలో విడుదల చేసిన అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదికలో కూడా ఇటే సూచనలే చేయబడినవి.

రియోడిజానెరోలో రేపు ప్రారంభమయ్యే అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకు వార్షిక సమావేశాలలో ఈ నివేదికలు చర్చకు వస్తాయి.

ఈ రెండు అర్థిక సహాయ సంస్థలలోను 106 దేశాలకు సభ్యత్వం వున్నది అభివృద్ధి కృషిలో విముఖమైన వర్ధమాన దేశాలకు పెట్టుబడులు అందచేయాలం. అంతర్జాతీయ అభివృద్ధి సంస్థకు తరుగుతున్న పెట్టుబడులను సమకూర్చడం. రిజర్వుకరెన్సీ ఏర్పాటు చేయడం ఈ సమావేశాలలో చర్చకు వస్తాయి.

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థకు విడులను సమకూర్చవలసిందిగా ప్రపంచం బ్యాంకు అధ్యక్షులు జార్జివుడ్ 18 అభివృద్ధి దేశాలను కోరారు. ఈ సంస్థ నుంచి భారతదేశం తగు సహాయాన్ని పొందుతున్నది.

పది ధనిక దేశాలు సిద్ధంచేసిన పథకం మేరకు రిజర్వుకరెన్సీ ఏర్పాటును భారతదేశం బలపరచకలదని భారత ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ సూచించారు.

ప్రపంచ బ్యాంకు 1966-67 నివేదికలో, వర్ధమాన దేశాల ఉత్పత్తి 1966 లో అయిదు శాతం పెరిగిందని. జనాభా పెరుగుదల అంతగా వ్యవసాయ ఉత్పత్తులు పెరగకపోలేదని. ఎగుమతుల పెరుగుదల కూడా మందకొడిగా వున్నదని పరస్పరమైన షరతులలో విదేశీ సహాయం అందకపోవడం వల్ల ఆ దేశాల అర్థికాభివృద్ధి మందకొడిగా వున్నదని పేర్కొనబడింది.

వర్ధమాన దేశాల పెట్టుబడులలో విదేశీ పెట్టుబడులు 20 శాతంకన్నా ఎక్కువ లేవని ఈ నివేదికలో సూచించారు.

వ్యవసాయ ఉత్పత్తులకన్నా వర్ధమాన దేశాలలో పారిశ్రామిక ఉత్పత్తి పెరిగిందని ప్రపంచం బ్యాంకు వార్షిక నివేదికలో పేర్కొన్నారు.

ఆగ్నేయ ఆసియాలోని కొన్ని దేశాలలో వ్యవసాయ కొన్న జనాభా పెరుగుదలలో అభివృద్ధి కన్పించింది. పెక్కు వర్ధమాన దేశాలు అభివృద్ధి పెట్టుబడులను సమర్థంగా వాడుకుంటున్నాయి. వానికి లభించే విదేశీ మారకద్రవ్యం వాని అర్థిక అభివృద్ధికి దారితీసింతగా వుండడం లేదు. కాగా ఋణాల భారం పెరుగుతున్నది.

వర్ధమాన దేశాల ఎగుమతి వాణిజ్యం 1966లో పారిశ్రామిక దేశాల వాణిజ్యంకన్నా తక్కువ స్థాయిలో ఉన్నదని. ప్రపంచ బ్యాంకు నివేదికలో సూచించబడింది. పెట్రోలు పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతి 11 శాతం పెరిగింది. మిగతా సామగ్రి ఎగుమతి 4 నుంచి 5 శాతం పెరిగింది.

వర్ధమాన దేశాలకు పారిశ్రామిక దేశాలు పుదారమైన షరతులలో వలసినంతగా సహాయం చేయాలని వాణిజ్యవిధానాలను కూడా సవరించాలని ప్రపంచం బ్యాంకు నివేదికలో కోరబడింది.

పెత్తందారు

"సకారాలు"

మూలకపల్లిలో రైతులకు అధ్యయన శిబిరం

మూలకపల్లి, సెప్టెంబరు 24 — కొత్తూరు శాఖా మూలకపల్లి కోపరేటివ్ రిజర్వ్ బ్యాంకు ఆవరణలో 17వ తేదీ ఉపయోగరైతులకు అధ్యయన శిబిరాన్ని ఏర్పాటు ఈ అధ్యయన చేశారు. శిబిరానికి జాయింటు రిజిస్ట్రారు. శ్రీ కె. సూర్యనారాయణ ప్రారంభోత్సవం చేశారు.

ప్రారంభంలో అధ్యయన శిబిరాన్ని గురించి శ్రీ ఎం. బాలసిరిను. జాయింటు రిజిస్ట్రారతో తర్వించారు. ఎరువులు. వ్యవసాయానికి కావలసిన వాటిని గ్రామాలలో అధ్యయన శిబిరాలను నిర్వహించడం ద్వారా సాధించాలని శ్రీ కె. సూర్యనారాయణ సలహా ఇచ్చారు.

మూలకపల్లి రూరల్ బ్యాంకు లిమిటెడ్ ప్రెసిడెంటు శ్రీ జి. వెంకటరత్నం ఈ సభకు అధ్యక్షత వహించారు. అధ్యయన శిబిరం ఉద్దేశాలను గురించి శ్రీ సిహెచ్. శ్రీరామమూర్తి వివరించారు. శ్రీయుతులు ఎ. బ్రహ్మానందం. కె. వెంకటసత్యనారాయణలు ఈ సందర్భంలో ప్రసంగించారు. అధ్యక్షులుగా శ్రీ జి. వెంకటరత్నం. కార్యదర్శిగా శ్రీ జి. రామారావు. వర్తనాయకులుగా శ్రీ సిహెచ్. సుబ్బారావు ఎన్నికయారు. ఈ సభలో 20మంది రైతులు పాల్గొన్నారు. శ్రీ ఎ. కోటిలింగం. శ్రీ కె. శంకరరావులు ఈ సభలో పాల్గొన్నారు. శ్రీ సుబ్బారావు వందన సమర్పణతో ఈ సభ ముగిసింది.

పైరు సంరక్షణకు ఈమని సమితిలో కృషి

గుంటూరు, సెప్టెంబరు 24 — ఈమని పంచాయతీ సమితి సమావేశం సమితి ఉపాధ్యక్షులు శ్రీ సిహెచ్. వెంకటకృష్ణయ్య అధ్యక్షతన ఇటీవల జరిగింది. అన్ని విధాల రాష్ట్రాభివృద్ధి సాధించిన ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిని సన్మానించాలని తీర్మానించుటకు ఈ సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది.

మున్నగి, వల్లభాపురం, ఈమని గ్రామాలలో తింకు పొగాకును ఉపయోగించి ఎలుకల నిర్మూన కార్యక్రమం జయప్రదమైనందున మరో క 25,000 ఎకరాలలో పైరు సంరక్షణ చర్యలను గైకొనాలని తీర్మానించారు. ఒక పనస్తాయి సంహారికి శ్రీయుతులు ఎ. వెంకటాయుడు, జి. వెంకటాయుడు ఎన్నికయ్యారు. రైతులకు పనులను బీపీడబ్లిడి విభాగం నిచ్చేందుకు రైతులు ముందుకు రావలసిందిగా పౌర సంబంధాల అధికారి శ్రీ ఎస్. గోపాలకృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు శ్రీయుతులు పై. సత్యనారాయణ, జి. నాగేశ్వరరావులు ఈ సందర్భంలో ప్రసంగించారు. వి. డి. ఓ శ్రీ పి. సుబ్బారావుసమితి అభివృద్ధిని సమీక్షించారు.

పెసలు, జొన్నలు దొంగరవాలా

నందిగామ సమీపంలో అధికారిచే పట్టివేత

రామచంద్రపురం సెప్టెంబరు 24 — కృష్ణాజిల్లా నందిగామ తాలూకా కొండపిటికలు వద్ద కృష్ణానది లేళ్లలో 18వ తేదీన 16 వేల రూపాయల విలువచేసే 12 బస్తాల పప్పుసెనగలను వాటిలో వేసి గుంటూరు జిల్లాకు దొంగరవాణా చేస్తున్న సమయంలో నందిగామ ఎం. పి. టి. ఓ శ్రీ కె. భోగేశ్వరరావు పట్టుకొని తమ స్వాధీనం చేసుకున్నారు.

నందిగామ తాలూకా కీపరవద్ద మునిలోని రేపుల ఇదివరలో నాలుగువేల రూపాయలు అక్రమంచేసి 50 బస్తాల తీసుకు రెండు డివిజిలో చేసి పిల్లలకు లేకుండా విజయవాడకు దొంగ రవాణా చేస్తుండగా ఆయన పట్టుకొని పాలగు వందల రూపాయలను పెనాల్టీగా విధించారు.

నందిగామలో బియ్యం కొరత

రామచంద్రపురం, సెప్టెంబరు 24 — కృష్ణాజిల్లా నందిగామలో 18వ తేదీ నుంచి బియ్యపు రైస్సు వర్తకులు వద్ద మంది తమ కొటాను మూసివేశారు. ప్రజలు చాలా కూడా ఈ కోటాకు దాన్య బియ్యం ఇచ్చారని. వీటిలో కొంచెం నూక, రాయి, మట్టి వుంటుంది. దుకాణాలు తెరిచే వుద్దగైన కాళోద్యోగులు కత్తిసేర విరోధక పట్టం కింద కేసులు పెడుతున్నారని, తమకు బియ్యం అమ్మబోమని వర్తకులు చెబుతున్నారు. అయితే, కొందరు వ్యాపారులు దొంగదారుల అధిక ధరలకు అమ్ముతున్నారు.

గానిలింగా మధ్య తరగతి, సామాన్యవర్గాలు ముఖ్యంగా కూలీలు చాలా అవస్థలపడుతున్నారు.

పశుసంపద పరిరక్షణావశ్యకత

బెండపూడిలో ప్రముఖుల వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, సెప్టెంబరు 24 — అన్నవరం పంచాయతీ సమితి బెండపూడిలో 19 వ తేదీన సమితి అధ్యక్షులు శ్రీ తరిగెల లక్ష్మన్నదొర, కృత్రిమ పశుసంపర్క కేంద్రానికి ప్రారంభోత్సవంచేస్తూ, ఆధునిక యంత్ర పరికరాలు ఈ రోజు అధిక సంఖ్యలో వ్యవసాయ రంగంలో ప్రవేశిస్తున్నప్పటికి పశుసంపదను రైతులోల్పాలాదని అన్నారు.

పశుసంపద తూర్పు గోదావరి జిల్లా పశుసంపదను శాఖాధికారిడాక్టరు ఎన్. మధుసూదనరావు అధ్యక్షత వహిస్తూ పశు జాత్యాల విషయంలో ప్రజలు సకాలంలో తగిన శ్రద్ధ తీసుకుని పశుసంపదను పరిరక్షించ వలసిందిగా కోరారు. రాజానగరంలోని లైవ్‌స్టాక్ అసిస్టెంటు డాక్టరు నాగరాజు, అన్నవరంసమితి ఉపాధ్యక్షులు శ్రీ దంతులూరి వెంకటజగన్నాథరాజు, బి. డి. ఓ శ్రీ వై. వి. అమ్మిరాజు ప్రసంగిస్తూ "కృత్రిమ పశుసంపర్క కేంద్రం" ప్రయోజనాలను వివరించారు. సమితి పశుసంపదను విస్తరణాధికారి డాక్టరు ఎస్. వి. కె. సత్యనారాయణ వందనసమర్పణంగావించారు.

విజయవాడలో కూరగాయల వర్తక సంఘం ఎన్నికలు

విజయవాడ, సెప్టెంబర్ 24 — జనరల్ మార్కెట్ వెజిటబుల్ కమీషన్ ఏజంట్సు అసోసియేషన్ సర్వసభ్య సమావేశం శ్రీ జి అబ్దుల్ రసూల్ సాహెబ్ అధ్యక్షతన ఇటీవల జరిగినది సూరం సంవత్సరానికి ఈ కిందివారిని కార్యవర్గం సభ్యులుగా ఎన్నుకొన్నారు :

శ్రీ ఎ. సూర్యనారాయణ అధ్యక్షులు. జనాబ్ అబ్దుల్ రసూల్ సాహెబ్ ఉపాధ్యక్షులు శ్రీ అల్లు అప్పలనారాయణ కార్యదర్శి శ్రీ పద్దాది సింహాచలం సహాయ కార్యదర్శి. శ్రీ వరిదే సోమేశ్వరరావు కోశాధికారి.

సభ్యులు : శ్రీయుతులు చింతా వెంకటరత్నం, విక్రం కనకయ్య, జనాబ్ అబ్దుల్ అజీజ్. జనాబ్ షేక్ కమాలీసాహెబ్, జనాబ్ మహ్మద్ యూసిన్ సాహెబ్, జనాబ్ షేక్ అమీన్ సాహెబ్.

సంఘ నిర్మాణంలో వ్యక్తి ఆరాధన

ప్రమాదకరమని బూర్గంపాడు సన్మానసభలో శ్రీ వి. వి. రాఘవాచారి అభిభాషణ

బూర్గంపాడు, సెప్టెంబరు 24 — అమ్మంగిలా బూర్గంపాడులో సమితి ఉపాధ్యాయ సంఘం ప్రెసిడెంటు శ్రీ ఆర్. రామయ్య అధ్యక్షతన. మొన్న సన్మానసభ జరిగినది. కార్యదర్శి శ్రీ షేక్ అబ్దుల్ అలీ. రాష్ట్రసంఘం అధ్యక్షులు శ్రీ జి తిరుపతిరెడ్డి కార్యదర్శి శ్రీ పి. రామబ్రహ్మం. కావనమండలి పత్యులు శ్రీ వి. వి. రాఘవాచారి సంఘాయతీ సమితి అధ్యక్షులు శ్రీ తోట కూరు వెంకటస్వయ్యగారల సేవలను ప్రస్తుతిస్తూ స్థానిక ఎస్ జి ఓ సంఘం కార్యదర్శి శ్రీ కె. కృష్ణమూర్తి, హయ్యర్ సెకండరీ స్కూల్ హెడ్‌మాస్టరు శ్రీ పి. భీమశంకరరావు, అమ్మంగిల్లా ఉపాధ్యాయసంఘం అధ్యక్షులు శ్రీ. పి. యల్ నారాయణ మొదలైనవారు మాట్లాడారు. పి. పి. ఎస్ హెడ్‌మాస్టర్ శ్రీ పి. హెచ్. ఎన్. నాగేంద్రరావు ముఖ్యఅతిథులను అద్దరుశాలువలతో సత్కరించారు.

తమ సన్మానానికి సమాధానమిస్తూ శ్రీ రాఘవాచారి ప్రతిపాదిక పత్యుడు సంఘ నిర్మాణంలో వ్యక్తిప్రాధాన్యతనుగుర్తించి తగిన్నిద్ధ వహించినప్పుడేసంఘంపటిష్టంగా వుంటుందని, లేకుంటే వ్యక్తి ఆరాధన పెరిగి విరోధకమై పోతుందని హెచ్చరించారు.

అమ్మంగిల్లా రాష్ట్రయితర సంఘ ఉపాధ్యక్షులు శ్రీ రాపెళ్ళ వెంకటరామారావు కావ్యగానం చేశారు.

పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ తోట కూరు వెంకటస్వయ్య ఉపాధ్యాయులకు జ్ఞాపికతో సేవ కార్యక్రమం తమవరిధి తొలిదీ చేస్తున్నామన్నారు.

కావ్యగానం

బూర్గంపాడు పి. పి. ఎస్. హెడ్‌మాస్టర్ శ్రీ ఎ హెచ్. ఎస్. నాగేంద్రరావు అధ్యక్షతన స్కూల్ అవరణంలో సారస్వత సమావేశం జరిగినది. ఉపాధ్యాయులు శ్రీ అక్కంపత్యనారాయణ అమ్మంగిల్లా రాష్ట్రయితర సంఘం ఉపాధ్యక్షులు. ప్రముఖ కవి శ్రీ రాపెళ్ళ వెంకటరామారావు కవితాకృషి వివరిస్తూ నూతన పద్యాలతో అలరించారు.

శ్రీ వేంకట రామారావు విద్యార్థులు మాతృభాష పట్ల శ్రద్ధకలుగుటకలదని, రెండుగురాలు తమను తాము గొప్పవారుగా కొన్నవారు అభివర్ణనం గొంపిస్తుందని చెప్పి, తమ కవితా అందికలు కొన్ని వివరించారు.

పాయింట్ హయ్యర్ సెకండరీ స్కూల్ హెడ్‌మాస్టరు శ్రీ పి. భీమశంకరరావు అధ్యక్షతన జరుగుతూ సభ జరిగినది. అధ్యక్షులు మాట్లాడుతూ శ్రీ వేంకటరామారావు [illegible] విద్యార్థులు తెలుగు [illegible] సంఘంలో, సమాజాన్ని [illegible] కలిగించి అధికారులతో [illegible] తమ రచనలనుంచి గేయ. పద్య అందికలను వివరించారు.

తణుకుల ఉచిత నేత్ర శస్త్రచికిత్సా శిబిరం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, సెప్టెంబర్ 24— నేత్ర వైద్యులు నిర్వహించిన మేరకు ఉచితంగా కళ్ళజోళ్ళను సప్లయ చేయడానికి పరికరాలు కొనుగోలుకై 18 వ తేదీ తణుకు సమావేశమైన పశ్చిమ గోదావరిజిల్లా సమితి సుమారు రు 4,500 లనుమంజూరు చేసింది. అక్టోబర్ ఎనిమిదవతేదీన తణుకులో ఉచిత నేత్ర చికిత్స శిబిరాన్ని నిర్వహించాలని ఈ కమిటి నిర్ణయించింది. ఏలూరులోని ప్రభుత్వ కేంద్రకార్యాలయ అనుసంధాన నేత్ర వైద్య నిపుణులు డాక్టరు ఎం. రాయేశ్వరరావు నేత్రశస్త్ర చికిత్సలను నిర్వహిస్తారు. తమ నేత్రాలను శాస్త్రచికి

టిబెట్‌లోని నేపాలీలపై అత్యాచారాలు

60 మందిని రెడ్‌గార్డులు చంపారని వర్తమానం

అట్మంయా, సెప్టెంబరు 23— నేపాల్ చైనా మధ్య గత జూలైలో సంభవించిన దిబ్బతిన్న లగాయతు టిబెట్‌లో నివసిస్తున్న నేపాలీయులలో 60 మందిని చైనా రెడ్‌గార్డులు చంపివేశారని వాదావు 300 మందిని గాయపరచారని లాసా నుంచి వచ్చిన నేపాల్ కాందిశీకులు తెలిపారు.

టిబెట్‌లోని నేపాలీలకు వ్యతిరేకంగా విద్వేష ప్రచారాన్ని రెడ్ గార్డులు ఉధృతం చేశారట.

1962 లో భారత జాతీయులు నేపాలీయుల అధీనంలో వదిలివేసిన అన్ని ఆస్తులను ధ్వంసం చేయడమే కాక చాలామంది నేపాలీలను చంపివేశారట. లాసాలో భారీ చేసిన భారత దౌత్యకార్యాలయ భవనంపై వాదావు 500 మంది రెడ్‌గార్డులు దాడి చేశారట.

షేక్ అబ్దుల్లాకు ప్రత్యేక సౌకర్యాలు

ప్రభుత్వ చర్యలపట్ల శ్రీ బలరాజ్ మధోక్ విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23. నిర్బంధంలో వున్న షేక్ అబ్దుల్లాకు ప్రత్యేక సదుపాయాలు సమకూరుస్తున్నందుకు జనసంఘం నాయకుడు శ్రీ బలరాజ్ మధోక్ విన్నప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. రాజధానిలోని ప్రత్యేక బంగాలాలో షేక్ అబ్దుల్లాకు మరికొన్నిరోజులపాటు శ్రీ మధోక్ పైవిధంగా విమర్శించారు.

రాజకీయ డిటెన్యూలకు కల్పించే సౌకర్యాలకు భిన్నంగా షేక్ అబ్దుల్లాకు ప్రత్యేక సౌకర్యాలను సమకూర్చడం పూర్తిగా కానవచ్చుతుందని శ్రీ మధోక్ పేర్కొన్నారు.

అక్టోబర్ ఒకటి,రెండు తేదీలలో అంధ్రప్రదేశ్ హిందీ మహాసభ

హైదరాబాద్, సెప్టెంబర్ 23— ఆంధ్రప్రదేశ్ హిందీ కాన్ఫరెన్స్ అక్టోబర్ ఒకటి, రెండు తేదీలలో ఇక్కడ జరుగుతుంది. మహాసభకు పార్లమెంటు సభ్యుడు పేట్ గోవిందదాస్ అధ్యక్షత వహిస్తారు.

ఆంధ్రప్రదేశ్‌లోని హిందీ సాహిత్య సమ్మేళన్ ప్రధాన కార్యదర్శి శ్రీ మురిదంగ్, మహాకవి అజెయ్ శ్రీకర్ శ్రీ కవి నారాయణ్ [illegible] పాల్గొంటారు.

మహాసభ నిర్వహణకు ఒక ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా కానవచ్చుతున్నారు శ్రీ రామారావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ నరేందర్‌జీ వుంటారు.

ఈ ఏడాది 80 లక్షల టన్నుల మేరకు ఆహారధాన్యాల సేకరణ

దిగుమతులపై ప్రస్తుతమున్న సబ్సిడీలు పోవాలని ధరల స్థిరీకరణ సంఘం సూచన

ఆంధ్రప్రదేశ్‌లో ధాన్యం ధర క్వింటాల్ 43.50 రూపాయలు వుండాలని కూడా సిఫారసు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 —

1967-68 సంవత్సరంలో దేశంలో 80 లక్షల టన్నుల ఆహారధాన్యాలను ప్రొక్యూర్ చేయాలని, ఉత్పత్తిదారుల నుంచి నిర్బంధంగా ప్రొక్యూర్‌చేసే విధానాన్ని ప్రవేశపెట్టి ఈ సంవత్సరం 20 నుంచి 30 లక్షల టన్నుల వరకు నిల్వచేయాలని వ్యవసాయ వస్తువుల ధరల నిర్ణయసంఘం సిఫారసు చేసింది.

మొదటి పంటకాలంలో ఆంధ్రప్రదేశ్‌లో ధాన్యంధర క్వింటాల్‌కు 43.50 లు వుండాలని కూడా సిఫారసు చేసింది.

నేదిక్కడ నిర్దుదల చేయబడిన కమిషన్ నివేదికలో ఉత్పత్తిదారుల నుంచి నిర్బంధంగా వసూలు చేసిన ధాన్యానికి నిర్ణయించవలసిన ధరలు, వివిధ రాష్ట్రాలలో ధాన్యం,బియ్యం, ముతక ధాన్యాలకు నిర్ణయించవలసిన ప్రొక్యూర్ మెంటు ధరలు ఉన్నాయి.

27 28 తేదీలలో ఇక్కడ జరగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రుల, ఆహార మంత్రుల సమావేశంలో కమిషన్ చేసిన సిఫారసులు చర్చింపబడతాయి.

ప్రొక్యూర్ చేయదలచిన 80 లక్షల టన్నుల ధాన్యంలోను కనీసం 70 లక్షల టన్నులు మొదటి పంటనుంచి వుండాలని తెలుస్తున్నది. దీనిలో 51 లక్షల టన్నులు బియ్యం, 19 లక్షల టన్నులు ముతక ధాన్యం వుంటాయి.

ఈ సంవత్సరం దేశంలో అధికోత్పత్తికి ఎక్కువ అవకాశాలు వున్న దృష్ట్యా ఆహారధాన్యాలకు విదేశాలమీద ఆధారపడవలసిన అవసరం చాలావరకు తగ్గుతుందని తెలుస్తున్నది.

విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్న ఆహారధాన్యాల ధరలమీద ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలను విరమించేయాలని కమిషన్ సిఫారసు చేసింది.

ప్రొక్యూర్ మెంటు ధరలను నిర్ణయించే బాధ్యతను ఈ సంవత్సరం అంతరాలనుబట్టి ఆరించబడుతున్న అధికోత్పత్తిని దృష్టికి తీసుకోవడంతో పాటు దేశంలో ప్రస్తుతం ఏర్పడిన ద్రవ్యోల్బణ పరిస్థితులను అరికట్టడానికి దోహదంచేసే విధంగా ధరలను నిర్ణయించాలని కమిషన్ తన సిఫారసులలో పేర్కొన్నది.

వివిధ రాష్ట్రాలమధ్య ఆహారధాన్యాలలో ఏర్పడిన వ్యత్యాసాలను క్రమంగా తగ్గించడానికి ప్రభుత్వం జరగాలని కూడా ఆ సిఫారసులలో పేర్కొనబడింది.

ప్రభుత్వం చౌక దిపోలద్వారా అందజేసే ముతక ఆహార ధాన్యాల పరిమితిని పెంచాలని కూడా ఈ సిఫారసులలో వుంది.

నదీజలాలపై పరివాహక ప్రాంతం రాష్ట్రాల హక్కు

అర్థరహితమని ప్రధానికి తెన్నేటి విశ్వనాథం లేఖ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23— నదుల పరివాహక ప్రాంతంలో వుండే రాష్ట్రాలకు తమ భూభాగంలో పడ్డ వర్షపు నీటిమీద హక్కు వుంటుందనే ప్రాతిపదికపై కృష్ణా గోదావరీ నదీజలాల వివాదం పరిష్కారం కావని పార్లమెంటు సభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి వ్రాసిన లేఖలో తెలియజేశారు.

తక్కువ ఖర్చుతో వ్యవసాయం సాగించడానికి వీలున్నంతవరకే పరివాహక ప్రాంతం ప్రాధాన్యత పరిగణనలోకి వస్తుందని ఆయన అన్నారు.

నదీ జలాల వివాదంపై మహారాష్ట్ర, మైసూరు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల సమావేశం జరగనున్న దృష్ట్యా శ్రీ తెన్నేటి ఈ సమస్యపై తన అభిప్రాయాలను ముందుగా పత్రికలకు విడుదల చేశారు.

విస్తృత ప్రాతిపదికపై తక్కువ వ్యయంతో, సత్వరంగా ఆహార ధాన్యాలను పండించడానికి అవకాశమున్న ప్రాంతాలలో ఆ నీటిని ఉపయోగించాలని ఆయన అన్నారు.

నాగార్జునసాగర్ డాంపై కెనాల్ గేట్లను నిర్మించుకోడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అనుమతి ఇవ్వాలని అప్పుడే మొదట అందనా చేసిన 22 లక్షల ఎకరాల భూమి సాగులోకి రాగలదని శ్రీ తెన్నేటి తన లేఖలో ప్రధానికి వివరించారు.

శ్రీ స్వర్ణసింగ్‌తో మహమ్మద్ ఫౌజ్ చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 — విదేశాంగ వ్యవహారాలపై ప్రెసిడెంట్ నాసర్ ప్రత్యేక సలహాదారు డాక్టర్ మహమ్మద్ ఫౌజీ నేడు రక్షణమంత్రి శ్రీ స్వర్ణసింగ్‌తో పశ్చిమ ఆసియా పరిస్థితిని గురించి చర్చించారు.

పశ్చిమ ఆసియా పరిస్థితిని గురించి వీరిరువురూ దాదాపు రెండు గంటలపాటు చర్చలు జరిపారు.

డాక్టర్ ఫౌజీ నేడు విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ సురేంద్ర చావ్లాసింగ్, విదేశాంగ కార్యదర్శి శ్రీ రాజేశ్వర దయాళ్, ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎన్. హక్సర్, విదేశాంగ శాఖకు చెందిన అధికారులతో కూడా చర్చలు జరిపారు.

బాలాసోర్‌లో విద్యార్థుల అల్లర్లు

కలెక్టర్ కార్యాలయంపై దాడి : పోలీసుల లాఠీచార్జీ

కటక్, సెప్టెంబర్ 23— బాలాసోర్‌లో కలెక్టర్ కార్యాలయంలోకి చొరబడి పర్నిచర్‌ను ధ్వంసం చేయడానికి యత్నించిన విద్యార్థులను చెదరగొట్టడానికి పోలీసులు లాఠీఛార్జీ చేసి, బాష్పవాయువు ప్రయోగించారు.

ఈ సంఘర్షణలో బాలాసోర్ జిల్లా మేజిస్ట్రేట్, పోలీసు సూపరింటెండెంట్, డిప్యూటీ సూపరింటెండెంట్ సహా 50 మంది గాయపడినారు.

గాయపడిన వారిలో కొంత మందిని ఆస్పత్రిలో చేర్చారు.

రాంచీలో ఉద్రిక్త పరిస్థితి

ఇప్పటికీ కొనసాగుతున్నట్టు బీహార్ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23— ఇటీవల మతకలహాలకు గురైన రాంచీలో పరిస్థితి ఇప్పటికీ ఉద్రిక్తంగానే వున్నదని బీహార్ సమాజాభివృద్ధి శాఖమంత్రి శ్రీ రామానందతివారి నేడిక్కడ చెప్పారు.

ఆయన ఒక పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ ఉద్రిక్తతను సడలించడానికి దర్యాప్తు కొనసాగుతున్నట్టు చెప్పారు. ప్రజలలో విశ్వాసం సృష్టించడానికి ఉభయపక్షాలకు చెందిన నాయకులు ముందుకు రావాలని ఆయన అన్నారు.

రాంచీ సంఘర్షణలలో మృతుల సంఖ్యలో నాయకులు అతిశయోక్తులతో చెప్పారని ఆయన అన్నారు.

ఆ సంఘర్షణలలో మృతుల సంఖ్య 70 నుంచి 75 వరకు వుండవచ్చునని శ్రీరామానంద తివారి తెలియజేశారు.

ఈ అల్లరు అకస్మాత్తుగా చెలరేగడానికి కారణం తాను చెప్పలేనని, అయితే ఇందులో కాంగ్రెసు పార్టీ ప్రమేయం కలదని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

శ్రీ ఎస్. నందగోపాల్

హైదరాబాద్, సెప్టెంబర్ 23 — బ్రహ్మయ్య అండ్ కంపెనీ సీనియర్ పార్టనర్ శ్రీ ఎస్. నందగోపాల్‌ను ఆంధ్రబ్యాంకి డైరెక్టరుగా కోఆప్ట్ చేసుకొన్నారు.

మహారాష్ట్రలో బరిన్ పైపులు ప్రోత్సాహకరంగా వున్నట్టు సెప్టెంబర్ 21వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ వి.వి. నాయక్ తెలియజేశారు.

వ్యవసాయాభివృద్ధిక బ్యాంకుల బుణాలు

భారీఎత్తున అందజేయడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 —

కమర్షియల్ బ్యాంకులు వ్యవసాయ కార్యక్రమాలకు భారీ ఎత్తున పెట్టుబడులను అందజేయవచ్చునని భావించబడుతున్నది.

ఉత్తరప్రదేశ్‌కు చెందిన కొన్ని జిల్లాలలో వ్యవసాయదారులకు తక్కువ వ్యవధి, మధ్యరకం, దీర్ఘకాలిక ఋణాలను ఇవ్వాలని స్టేట్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా ఇటీవల నిర్ణయించింది.

స్టేట్ బ్యాంకు నిర్ణయం తరువాత మరి కొన్ని ఇతర కమ్మర్షియల్ బ్యాంకులు కూడా వ్యవసాయ కార్యక్రమాలకు పెట్టుబడి పెట్టడానికి ముందుకు వస్తున్నాయి.

వ్యవసాయ ఋణాలకు సంబంధించి సంతవరకు సహకార సంస్థలు ప్రధానమైన పాత్రవహించాయి. కాని ఇటీవల దేశంలో చేపట్టబడిన అనేక వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాల దృష్ట్యా సహకార పరపతి సంస్థలు వాటి అవసరాలను పూర్తిగా తీర్చలేకపోతున్నాయి.

అందువలన సహకార పరపతి సంస్థల కార్యకలాపాలు సాధ్యమైనంతవరకు విస్తృతపరచడంతోపాటు ఇతర సంస్థలు కూడా వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలకు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కేంద్రప్రభుత్వం భావిస్తున్నది.

వ్యవసాయ ఋణాలకు సంబంధించి సంతవరకు సహకార సంస్థలు ప్రధానమైన పాత్రవహించాయి. కాని ఇటీవల దేశంలో చేపట్టబడిన అనేక వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాల దృష్ట్యా సహకార పరపతి సంస్థలు వాటి అవసరాలను పూర్తిగా తీర్చలేకపోతున్నాయి.

అందువలన సహకార పరపతి సంస్థల కార్యకలాపాలు సాధ్యమైనంతవరకు విస్తృతపరచడంతోపాటు ఇతర సంస్థలు కూడా వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలకు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కేంద్రప్రభుత్వం భావిస్తున్నది.

ఉత్తర వియత్నాంకు రష్యా రాకెట్ల సరఫరా

శతఘ్నులు, తదితర ఆయుధాలు కూడా ఉచితంగా పంపడానికి నిర్ణయం

మాస్కో, సెప్టెంబర్ 23 —

అమెరికా దాడులనుంచి కాపాడుకొనడానికి ఉత్తరవియత్నాంకు రాకెట్లు, శతఘ్నులు, తదితర ఆయుధ సామాగ్రి ఉచితంగా పంపుతున్నట్టు సోవియెట్ యూనియన్ నేడు ప్రకటించింది.

సోవియెట్ నాయకులతో ఉత్తర వియత్నాం ఉప ప్రధాని లెఫ్టినెంట్ జనరల్ అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో పై విధంగా పేర్కొన్నారు.

1965లో ఉత్తర వియత్నాంకు సోవియెట్ యూనియన్ విమానాలు, విమాన విధ్వంసక శతఘ్నులు, రాకెట్లు, తన్న ఆయుధాలు, శకటాలు సరఫరా చేయగలదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఉత్తర వియత్నాం రక్షణ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి తోడ్పడే పెట్రోల్ ఉత్పత్తులను, తదితర సామాగ్రినికూడా పంపగలమని పేర్కొన్నారు.

అయితే ఎంతమొత్తం పంపుతారో తెలియజేయలేదు కాని ఉచితంగా సరఫరా చేస్తున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

దానికి వంతుపంచిన ఉప్పందంపై విదేశ సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్న సోవియెట్ ఉపప్రధాని లాదిమీర్ నాకోవ్, దానిగెడ్డ సంతకాలు చేశారు.

ఉత్తర వియత్నాంకు రష్యా విమానాలను, రాకెట్లను సరఫరా చేస్తున్న విషయం అందరికీ తెలిసినప్పటికి, ఈ సహాయాన్ని బహిరంగంగా చెప్పడం ఇదే మొదటిసారి.

రాజధాని అదుపిక భారత భాషా సాహిత్య అకాడమీచే పరిగణనను పొందలేదని కేంద్ర విద్యా మంత్రి తెలియజేసినట్లు న్యూఢిల్లీ వార్త

దేశంలో ఈ ఏడాది పంటల పరిస్థితి

కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23— ప్రస్తుతం దేశంలో పంటల పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని, ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొనకుండా దేశంలో ఉత్పత్తి అయిన ఆహారధాన్యాలతోనే సరిపెట్టుకొనడానికి ప్రభుత్వం గట్టి కృషి చేయగలదని కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడిక్కడ చెప్పారు.

ఎత్రికలవారితో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ బహిరంగ మార్కెట్టులో కొనుగోలు చేయడంతోనూ అన్న విధాల ఆహార ధాన్యాల నిల్వలను పెంచడానికి కేంద్రం, రాష్ట్రప్రభుత్వాలు కృషిచేయగలవని ఆయన అన్నారు.

ప్రభుత్వం ప్రణాళికలలో వ్యవసాయానికి, ఆహారోత్పత్తి పెంచడానికి తొడ్పడే ఎరువులను అవకాశమిచ్చాలని నిర్ణయించినట్టు శ్రీ జగ్‌జీవన్ వెల్లడించారు.

ఈ ఏడాది పంటల పరిస్థితిని దృష్టిలో వుంచుకొని త్వరలో జరగనున్న ముఖ్యమంత్రుల సమావేశంలో ఆహార విధానంపై ఒక నిర్ణయం గైకొంటారని ఆయన చెప్పారు.

బర్మా-నాగభూమి సరిహద్దులో చైనీయులు

కోహిమా, సెప్టెంబర్ 23 — బర్మా, నాగలాండ్ సమీపాల అంతర్జాతీయ కొండ సరిహద్దు ప్రాంతంలో పెద్ద సంఖ్యలో చైనా కూలీలు, కందరగడ్డలను తొలిచే వారి సందడిని ఉన్నట్టు నేడిక్కడ అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

బర్మా ప్రభుత్వం ఈ ప్రాంతంలో కొండరుగు చైనా కూలీలను కందర గడ్డలను తొలిచేటకి ఇటివలే పని కల్పించినట్టు ఈ వర్గాల్లో తెలుస్తున్నది. కాగా ఇటీవల బర్మా, చైనీయుల మధ్య సంబంధాలు చెడిన దృష్ట్యా టూఎన్‌సాంగ్ జిల్లా సరిహద్దు పొడవునా చైనీయుల సంఖ్య ఆందోళనకరంగా పెరిగిపోతున్నట్టు ఈ వార్తలనుబట్టి తెలుస్తున్నది.

నైజీరియాలో ఫెడరల్ సైనికుల పురోగమనం

లాగోస్, సెప్టెంబర్ 23 — నైజీరియా మధ్య పశ్చిమ భాగంలో ప్రధాన రేవు నగరమైన వారిని ఫెడరల్ సైనికులు ఆక్రమించుకొన్నట్టు నేడిక్కడ ప్రకటించారు.

నాలుగు వైపులాలుగా ఈ సేనలు పురోగమిస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు.

ఫెడరల్ ప్రభుత్వం సమాచార కమిషనర్ థోమస్‌నూహోలో ఎత్రికల వారితో మాట్లాడుతూ లాగోస్‌ను తిరిగి స్వాధీనం చేసుకొన్న ఫెడరల్ సైనికులు అక్రమించుకొన్న ప్రాంతాలన్నింటిని స్వాధీనం చేసుకొన్నట్టు తెలియ చేశారు.

బిసిన్‌కు తూర్పుగా 35 మైళ్ళ దూరంలో వున్న అగ్వారివద్ద బయాఫా సైనికులు వున్నారు.

సియాన్ రాష్ట్రంలో వెయ్యిమంది చైనీయుల వధ

మాస్కో, సెప్టెంబర్ 23 — అయుధాలను అప్పగించవలసిందిగా పీకింగ్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు ప్రతిఘటించినందుకు సియాన్ రాష్ట్రంలోని పెన్సీలో వెయ్యిమంది చైనీయులను చంపివేసినట్టు టాస్ వార్తాసంస్థ నేడు వెల్లడించింది.

పెన్సీ వెలుపల జెల్యాసి, కియాంగ్సు టిక్యూంగ్ రాష్ట్రాలలో జరిగిన సంఘర్షణలలో ఎక్కువ సభ్యులు మరణించినట్లు.

ఇండోర్ జిల్లాలో 96 మందికి గాయాలు

15 మంది అరెస్టు

ఇండోర్, సెప్టెంబర్ 23— ఇండోర్‌లో జిల్లా పరిధిలో నేటి సాయంత్రం వరకు 15మందిని అరెస్టు చేసినట్టు అధికార వర్గాలవారు వెల్లడించారు.

పరిస్థితి ప్రస్తుతం పూర్తి అదుపులోకి వచ్చినట్టు ఆ వర్గాలవారు పేర్కొన్నారు.

విద్యార్థుల మధ్య సంఘర్షణలో రాళ్ళు రువ్వుకొనడంవల్ల 50 మంది గాయపడినట్టు ఆ వర్గాలవారు చెప్పారు.

జిల్లా మేజిస్ట్రేట్, పోలీసు సూపరింటెండెంట్‌తోసహా 46మంది ఉద్యోగులు గాయపడినారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామాధికారుల సమావేశం

అక్టోబర్ 23న జరగనున్నట్టు ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణ వెల్లడి

"ఆంధ్రజ్యోతి" (పత్రికలు)

హైదరాబాద్, సెప్టెంబర్ 23— గ్రామాధికారుల కాయితాల షాప్ కౌన్సిల్ ప్రథమ సమావేశం అక్టోబర్ 23 తేదీన సమావేశమవుతుందని తెలుస్తున్నది. ఈ సమావేశంలో ఆ పొందవలసిన సర్వీస్ విధానం ధనలను గురించి చర్చిస్తారని తెలుస్తున్నది.

ఆంధ్ర గ్రామాధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ టి. సత్యనారాయణ ఈ విషయాన్ని వెల్లడించారు.

ఆంధ్ర గ్రామాధికారుల సంఘం, తెలంగాణా వరిసదార్ల సంఘం కార్యవర్గాల సంయుక్త సమావేశం అక్టోబర్ 21వ తేదీన ప్రత్యేకంగా సమావేశమై చర్చలు జరపగల పని ఆయన అన్నారు. దీని తరువాత ప్రదేశ్ గ్రామాధికార్ల సంఘాల సమాన్య సమావేశం జరుగుతుంది.

శ్రీ సత్యనారాయణ నేడు రాష్ట్ర రెవిన్యూ మంత్రిని కలుసుకొని గ్రామాధికార్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సత్వర నిర్ణయం తీసుకోవలసిన అవసరాన్ని వివరించారు.

మొత్తం 3.95 కోట్ల వ్యయంతో కూడిన వైద్య అదుపనికరణ పథకం కింద ప్రాథమిక కార్యక్రమాలపాటు [illegible] స్వాతంత్ర్యదినోత్సవ రోజున ప్రారంభించనున్నట్టు మంత్రి శ్రీ కరుణానిధి తెలియజేశారు.

రష్యాల వార్షిక ప్రణాళికల రచన

ఆయా ప్రభుత్వాలతో ప్లానింగ్ కమిషన్ అక్టోబర్ 16 నుంచి చర్చలు జరపగలదట

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 —

రాష్ట్రాల వార్షిక ప్రణాళికలను గురించి ప్లానింగ్ కమిషన్ ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలతో అక్టోబర్ 16 వ తేదీన చర్చలు ప్రారంభించి డిసెంబర్ మూడవ వారంతో ముగించగలదని అనుకుంటున్నారు.

ఈ చర్చలు మూడు దశలలో జరగగలవని అధికార రీత్యా నేడు ప్రకటించారు. ప్రారంభ చర్చలు నెల రోజులపాటు జరుగుతాయి. ఈ సమావేశంలో రాష్ట్రాలు తమ కూర్చుగల ఆర్థిక వనరులను గురించి చర్చిస్తారు.

రెండవ దశలో రాష్ట్రాల, కేంద్ర మంత్రిత్వ శాఖల ఉద్యోగుల మధ్య చర్చలు జరుగుతాయి. ఆ తర్వాత ముఖ్యమంత్రులతో ప్లానింగ్ కమిషన్ చర్చలు జరుపుతుంది.

వార్షిక ప్రణాళికలను రూపొందించడంలో విశేష సూత్రాలను ప్లానింగ్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. 1968-69 వార్షిక ప్రణాళిక విషయం రాష్ట్రాలతో చర్చించే కార్యక్రమాన్ని కొత్తగా నియమించిన ప్రణాళిక సంఘం ప్రథమంగా జరిపిన సమావేశాలలో నిర్ణయించింది.

ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని గురించి ప్రణాళికా సంఘం సమీక్షించింది. వచ్చేవారంలో ముఖ్యమంత్రుల సమావేశం చర్చించే ఆహార విధానం గురించి ప్రణాళికా సంఘం సభ్యులు సమీక్షించారు.

1968-69 వార్షిక ప్రణాళిక రచన పూర్తి అయ్యేంత వరకు నాల్గవ ప్రణాళిక పరిశీలనను వాయిదా వేయడం జరిగింది. 1968-69వ వార్షిక ప్రణాళిక రచనకు సంబంధించిన మార్గదర్శనలను ప్రణాళికా సంఘం రాష్ట్రాలకు సంపుతుంది.

"దేశాభివృద్ధికి సమైక్యంగా కృషి చేయాలి"

ప్రధాని ఇందిర ఉద్బోధ

మార్మిగోవా, సెప్టెంబర్ 23— ఇతర దేశాలు నూరు సంవత్సరాలలో సాధించిన అభివృద్ధిని 30 లేదా 40 సంవత్సరాలలో సాధించడానికి ఇండియా కృషి చేస్తున్నదని ప్రధాని ఇందిరా గాంధి నేడిక్కడ అన్నారు.

అభివృద్ధి పథం వెంట ఇండియా ఇంకా చాలా దూరం పయనించవలసి వున్నదని ఆమె అన్నారు.

మనముందు చాలా సమస్యలు కలవని, సమైక్యంతోను, దృఢ సంకల్పంతోను కృషిచేసిన పక్షంలో ఈ సమస్యలను పరిష్కరించుకొనగలమని శ్రీమతి గాంధి ఉద్ఘాటించారు.

మన సరిహద్దులలో దురాక్రమణ జరిగినప్పుడు, దాన్ని ఎదుర్కొనడానికి భారతీయులందరూ కలికట్టుగా వ్యవహరించారని, దానివల్ల ప్రపంచంలో ఇండియా గౌరవం ఇనుమడించినదని శ్రీమతి గాంధి స్పష్టం చేశారు.

మన ముందు పెద్ద సమస్యలు కలవని వాటన్నింటిని ఒకేసారి పరిష్కరించడం సాధ్యపడదని ఆమె అన్నారు.

నెహ్రూ జీవితంపై జాతీయ సదస్సు

నవంబర్ 14 నుంచి ఢిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 — నెహ్రూ జీవితంపై జాతీయసదస్సు నవంబర్ 14నుంచి 16 వరకు ఢిల్లీలో జరుగుతుంది.

కొంతమంది కాంగ్రెసు ఎం. పీలు ఏర్పాటుచేస్తున్న ఈ సదస్సును కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ ప్రారంభోత్సవం చేస్తారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహిస్తారు. దీనికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రధాన అతిథి.

ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నవంబర్ 15 వ తేదీన ప్రధాని అతిథిగా వుంటారు.

నవంబర్ 16వ తేదీన జరగే ప్రారంభ సమావేశానికి హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ అధ్యక్షత వహిస్తారు. దానికి శ్రీ కామరాజ్ ప్రారంభోత్సవం చేయవచ్చు.

ఈ సదస్సులో జాతీయ సమైక్యత, ఆత్మ నిగ్రహం, విదేశాంగ విధానం, ప్రజాస్వామ్యం మొదలైన అంశాలపై చర్చలు జరుగుతాయి.

ప్రధాని ఇందిర ఈజిప్టు పర్యటన

కయిరో, సెప్టెంబర్ 23— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అక్టోబర్ రెండవ వారంలో అరబ్ రిపబ్లిక్ సందర్శించవచ్చు. ఈ విషయాన్ని ఆదే అభిప్రాయం నేడు తెలియజేసింది.

జనవరి ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులలో సుమారుపై 50 మంది డిపాజిట్లు గల్లంతు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 — గత జనవరి [illegible] రాష్ట్ర అసెంబ్లీలకు జరిగిన ఎన్నికలలో పోటీచేసిన అభ్యర్థులలో [illegible] మంది ధరావతులు కోల్పోయారు.

[illegible] ఎన్నికలలోపల [illegible] మంది [illegible] కోల్పోయారు.

లోకసభకు [illegible] 1967 మంది [illegible] ఎన్నికలలో [illegible] 741 మంది [illegible] కోల్పోయారు.

[illegible] పోటీ చేసిన [illegible] 373 మంది [illegible] 4481 మంది డిపాజిట్లు కోల్పోయారు.

[illegible] కాంగ్రెసు అభ్యర్థులలో [illegible] పోటీ చేసినవారిలో 131 మంది డిపాజిట్లు కోల్పోయారు.

[illegible] పోటీ [illegible] అభ్యర్థులలో [illegible] మంది, [illegible] 50 మంది [illegible] డిపాజిట్లు కోల్పోయారు.

స్వతంత్రపార్టీ తరపున లోకసభకు 179 మంది పోటీ చేయగా 83 మందిని డిపాజిట్లు కోల్పోయారు. అసెంబ్లీకి 978 మంది పోటీచేయగా 408 మంది డిపాజిట్లు కోల్పోయారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ లోకసభకు 122 మంది పోటీచేయగా 53 మంది డిపాజిట్లు కోల్పోయారు. లోకసభకు పోటీచేసిన 109 మంది పి. ఎస్. పి. అభ్యర్థులలో 75 మంది డిపాజిట్లు కోల్పోయారు.

లోకసభ స్థానానికి డిపాజిట్లు 500 కాగా, అసెంబ్లీ 250 పెట్టాలన్న కులాల అభ్యర్థులకు ఈ మొత్తం 250, 150గా వున్నాయి.

కాంగ్రెసుకు వచ్చిన వీట్లశాతం తగ్గుదల

గత జనవరి ఎన్నికలలో లోకసభకు ఇంతకు పూర్వంకంటే కాంగ్రెసుపార్టీ-78.93 శాతం స్థానాలు అధికంగా వచ్చినప్పటికి 79 సీట్లు అదనంగా కోల్పోయింది. అసెంబ్లీ ఎన్నికలలోనికూడా కంటే 1.06 శాతం ఓట్లు అధికంగా వచ్చినప్పటికి దానికి 98 సీట్లు తగ్గిపోయాయి.

మొత్తం మీద నార్మల జనరల్ ఎన్నికలలో కాంగ్రెసుకువచ్చిన ఓట్ల శాతం తగ్గిపోయింది

లోకసభ ఎన్నికలలోమొత్తం పోలయిన ఓటర్ల కాంగ్రెసుకు 40.73 శాతం మాత్రమే లభించాయి. అసెంబ్లీ ఎన్నికలలో 37.96 శాతం మాత్రమే లభించాయి. మూడవ జనరల్ ఎన్నికలలో కాంగ్రెసుకువచ్చిన ఓట్ల క్రమంగా 44.72 44.38 శాతంవున్నాయి.

1962 జనరల్ ఎన్నికలలో లోకసభకు పోలయినవారిలో వచ్చినవి 11,51, 69,890. కాగా అసెంబ్లీలకు 10,41,46 998 వచ్చాయి.

గత ఎన్నికలలో వీటి సంఖ్య పెరిగిపోయింది లోకసభకు 14,58,66,510ఓట్లు పోలయినట్లు అసెంబ్లీలకు 14,32,56,501 పోలయ్యాయి.

1962 ఎన్నికలలో లోకసభకు పోటీ చేయవలసిన సీట్లు 471, అసెంబ్లీలకు 2842 వున్నాయి. 1967లో లోకసభకు 545సీట్లు అసెంబ్లీలకు 3467 వున్నాయి.

గత జనవరి ఎన్నికలలో కాంగ్రెసు పార్టీకి ప్రధానమైన రాష్ట్రాలలో సమైక్యత నెలకొనడం కొంత కారణంగా పోలయిన ఓట్లలో చెల్లేవాటి సంఖ్య పెరగడం కూడా మరి కొంత కారణమని తెలుస్తున్నది.

ఢిల్లీలోని చైనా కార్యాలయానికి వచ్చే వ్యక్తులపై ఆంక్షలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23— ఢిల్లీలోని చైనా రాయబార కార్యాలయానికి వచ్చేవారికి సంబంధించి కేంద్రప్రభుత్వం కొన్ని నిర్బంధాలను విధించింది.

చైనా రాయబార కార్యాలయ ఉద్యోగులకు తగిన భద్రత చేకూర్చడానికి ఈ చర్య తీసుకోబడినట్టు ఇండియా చైనా కార్యాలయానికి పంపిన ఎత్రంలో తెలియజేసింది. చైనా కూడా పీకింగ్‌లోని ఇండియా కార్యాలయ ఉద్యోగులకు సంబంధించి ఇదే విధమైన ఎత్రాలను అవలంబిస్తున్నది.

ఢిల్లీలోని చైనా కార్యాలయానికి వచ్చిపోయే వ్యక్తులు పేర్లను పూర్తి అర్హతలతో ఎప్పటికప్పుడు తెలియజేయవలసిందిగా అ ఎత్రంలో తెలియచేయబడింది.

ఇండియాలో

కుటుంబ నియంత్రణ పక్షోత్సవాలు

"ఆంధ్రజ్యోతి"

ప్రత్యేకానుబంధం

వ్యక్తి సమష్టి సంక్షేమ సాధనకే కుటుంబనియంత్రణ

ఈ రోజులలో విపరీతంగా కుటుంబ నియంత్రణను భారతదేశమంతటా అతి ప్రధాన అంశంగా పరిగణించవలసి వున్నది అందువల్లనే దీనిని మన ప్రధాన కార్యక్రమంలో, వారానికి ఒకమారు దేశ జనాభా వివరాలను ప్రచురించవలసినే కొత్త అవయాన్ని చేర్చాము.

మన దేశ జనాభా 50 కోట్ల పరిమితిని ఏనాడో దాటిపోయి రోజుకు 50 వేల తొమ్మిది పెరుగుతున్నది. ఈ వేగంతో అది అనతికాలంలోనే 51 కోట్లను త్వరలో అధిగమించగలదు. ఇది వాస్తవంగా ఆందోళనను కలిగించే విషయం. చైనాను వదలి వేస్తే పూర్తి ప్రపంచంలో అధిక జనాభా కల దేశం మనదే

ప్రజల పాత్ర

దాదాపు మందగతిలో మనం అభివృద్ధిని సాధిస్తూవున్నప్పటికీ, ఆహార ధాన్యాల ఉత్పత్తిలోను, ఇతర వ్యవసాయ ఉత్పత్తులలోను కొరతలు పెరుగుతూవుండడం పరిస్థితులను ఇంకా కిష్టం చేస్తున్నది ప్రభుత్వమేకాదు భారతదేశ పౌరులుగా ప్రజలు ఈ సమస్యా పరిష్కారానికి చేయూత నివ్వాలి ఆలోచించాలి, ప్రవర్తనలో మార్పు తీసుకువస్తేగాని, సమాజ జీవితంలోను తీవ్రమైపోతున్న జనాభా పెరుగుదల సమస్యా పరిష్కారానికి అడ్డుకట్ట పడదు

స్వయంసమృద్ధతా సాధన

విదేశీ సహాయం మీద ఆహార ధాన్యాలు ఇతర ఆహార పదార్థాల దిగుమతులమీద ఆధారపడడం కన్నా పరిణామాలకు దూరదృష్టి గలదు. దీని విషయంలో వీలయినంత త్వరగా మన దేశం స్వయంసమృద్ధిని సాధించుకోవాలి. వ్యవసాయ ఉత్పత్తులలోను ఇతర ఉత్పత్తులలోను మనం సాధించవలసిన అభివృద్ధిని అందుకోవడానికి మరికొన్ని సంవత్సరాలు పట్టవచ్చు ప్రస్తుత ఎదురీతులను ఎదుర్కొనడానికి ఆహార అలవాట్లను మార్చుకొనాలి ఇతర ఆహార పదార్థాలను ఉపయోగించుకోవాలి

ఉత్తర భారతంలో 21 సంవత్సరాల క్రితం అధికశాతం ప్రజలు తొమ్మిది పప్పులు వంటి మరిన ధాన్యాన్ని వాడేవారు

డాక్టర్
కైలాసనాథ కట్జూ

గోధుమలను విలాసంగా ఏనో వండుగలు పర్వాలలో వాడుకోవలసిన దానంగా భావించేవారు అని అతిథులకు పెడవలసినవి ధనికులు తినవలసినవిగా తలచేవారు ఇప్పుడో గోధుమలే ప్రధాన ఆహార పదార్థంగా మారాయి గోధుమలకు పెరిగిన ఇతర ఆహార ధాన్యాల వాడకం (తొన్న ఎజ్జ) తమ స్థానాలకి గౌరవానికి తక్కువగా భావించడం జరుగుతున్నది

ఆహారం - జనాభా

జనాభా పెరుగుదల సమస్యా పరిష్కారానికి సహజంగా జనన లవంబ్యాను తగ్గించాలని ప్రచారం చేయడం జరుగుతున్నది జననాల సంఖ్యను తగ్గించడమే కాదు మురికి కంపెక్కువ సంతానాన్ని కనడాన్ని ఆపేయించాలని కూడా ప్రచారం జరుగుతున్నది ఎవరైనా సాంఘిక జీవితాన్ని గడపడంలో అత్యంతరం లేదుకాని ముగ్గురికి మించి పిల్లలు కలుగకుండా చూచుకోవాలనే వాదనకు బలం చేకూరుతున్నది,

జనాభా పెరుగుదల దానికంటే మించి ఆహార ధాన్యాలు ఎదార్థాల వాడకం పెరిగిపోవడానికి కారణం మన దేశంలో సగటు ఆయుఃప్రమాణం పెరగడమే పూర్వం మన దేశంలో శిశు మరణాల సంఖ్య అధికంగా ఉండేది ఇప్పుడు అది చాలా తగిపోయింది

నాడేలో శిశు మరణాలు వెయ్యికి ఎనిమిది ఉన్నాయని, అక్కడి ప్రజల సగటు ఆయుఃప్రమాణం 72 సంవత్సరాలని సాంఖ్యికశాస్త్రం తెలియచున్నది ప్రస్తుతం ఇతర పాశ్చాత్య దేశాలలో శిశు మరణాల సంఖ్య ఇంకా తక్కువ సగటు ఆయుఃప్రమాణం అధికం ఇప్పుడు మన దేశంలో ప్రజారోగ్య పరిస్థితులు వృద్ధి చెందడంతో శిశు మరణాల సంఖ్య తగ్గిపోతున్నది మన దేశంలో సగటు ఆయుఃప్రమాణం ఇప్పుడు 50 సంవత్సరాలుగావున్నది పదిహేండ్లలో ఇది నుదుగుగా 75 సంవత్సరాలకు చేరుకోవాలి

శిశువుకు కొన్ని సంవత్సరాల తర్వాత ఒక మేరకు ఆహారధాన్యాలు అవసరమవుతాయి కాని పూర్తిగా పెరిగిన వ్యక్తి జీవితపర్యంతం ఆహారధాన్యాలను వాడుతాడు అందువల్ల ఆయుఃప్రమాణం పెరుగుతున్న కొద్దీ ఆహార ధాన్యాల ఎదియోగం భారం కూడా కొనసాగుతుంది

జనాభా తగింపుకై ఇప్పుడు మనం చేస్తున్న కృషి పథకం కూడా క్రమంగా కర్షిస్తుంగా కొన్ని సంవత్సరాల తర్వాతకాని ఫలిస్తుందో లేదు. మరణాల రేటు తగ్గడం, సగటు ఆయుఃప్రమాణం పెరుగడం ఆహారధాన్యాల ఉత్పత్తిని హెచ్చించవలసిన అవసరతను ఇనుమడిస్తున్నాయి ఆహార ధాన్యాల ఉత్పత్తి హెచ్చించుకోవడంతో పాటు మన ఆహార విధానాలలో మార్పులను తెచ్చుకొనాలి

ప్రతిపాదనల సేకరణ విభాగం

నాల్గవ ప్రణాళికా కాలంలో కుటుంబ నియంత్రణకై రు 280 కోట్ల ప్రత్యేకింపబడినది కేంద్ర ఆరోగ్య, కుటుంబ నియంత్రణ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి చాలా పట్టుదలతో ఉన్నారు కుటుంబనియంత్రణకు సంబంధించి నిపుణ ప్రతిపాదనలను, సలహాలను సేకరించడానికి మన మంత్రిత్వశాఖలో ఒక విభాగాన్ని ఏర్పరచారు ఇది ప్రశంసింపతగిన విషయం.

శస్త్ర చికిత్స పద్ధతి

కుటుంబ నియంత్రణ కార్యక్రమం విషయంలో శస్త్ర చికిత్స పద్ధతులకు ఎక్కువ ప్రాముఖ్యత కనబడుతున్నది. ముగ్గురు పిల్లలను కన్న తర్వాత శస్త్రచికిత్స గర్భనిరోధక పద్ధతులు మాత్రమే సాధనాలు వాడకానికి ప్రోత్సహించబడుతున్నారు.

అడికాక గ్రామీణ ప్రాంతాలలో పిల్లలు ఎనిమిది కొమ్మది ఏండ వయస్సు వచ్చే వరకు ఏదోఒకలో కమ్మనై తమ కుటుంబానికి కొద్దోగొప్పో సంపాదిస్తారు పట్టణ ప్రాంతాలలో ముఖ్యంగా విద్యావంతుల కుటుంబాలలో పరిస్థితులు వేరుగావుంటాయి. పదవ వివాహములకు త్వరలో సంతానం కలగడం ఆడపిల్లలయినా మొగపిల్లలైనా మామే సహజంగా ఇరువదిఏండ్ల వరకు ఇంకా ఎక్కువే విద్యార్థులలోనే గడు

(మిగతా 5 వ పేజీలో)

ఒక గ్రామంలో గర్భనిరోధక సాధనాలను గురించి ఒక కుటుంబ నియంత్రణ కార్యకర్త మహిళలకు వివరిస్తున్న దృశ్యం

కుటుంబ నియంత్రణ: ఇస్లాంమత సుముఖత్వం

ఇస్లాం ప్రపంచంలోని గొప్ప మతాలలో ఒకటి దాని బోధలలో ఏదీ మానవ స్వభావానికి అడ్డమైనది కాదు

మానవుడు తాను చేసే పనులన్నిటికి తానే బాధ్యుడు కుటుంబ నియంత్రణ పద్ధతులకు కొరాన్ ఎక్కడా అభ్యంతరం చెప్పలేదు మహమ్మద్ ప్రవక్త కూడా కుటుంబ నియంత్రణకు అంగీకరించాడు ప్రవక్త జీవితకాలంలోనే కుటుంబ నియంత్రణ విధానాలు అవలంబించబడ్డాయి హదీస్‌లో దాఖలాలు వున్నాయి కొన్ని చోటలో మహమ్మద్ ప్రవక్త కాని, కొరాన్ కాని అభ్యంతరం చెప్పలేదు.

అయితే ఇందుకు విరుద్ధమైనసమాచారం కూడా లేకపోలేదు కాని, హదీస్‌పై సాధికారంగా పరిగణించదగు వారు ఈ వార్తలను లెక్కచేయలేదు

ఇస్లాముకు చెందిన ప్రముఖ ఉలేమాలు అల్‌ఘజాలీ ఇబిన్ తయామియా వంటివారు కుటుంబ నియంత్రణకు అనుకూలంగా ప్రకటనలు చేశారు.

విశ్వాసికి వీరు కుటుంబ నియంత్రణ కున్న వారి కంటె ఎక్కువ పద్ధతులనే సూచించారు.

ఈజిప్ట్ గ్రాండ్ ముఫ్తీ 1937 లోనే గర్భనిరోధక సాధనాల ఉపయోగానికి అనుకూలంగా ఒక తీర్పు జారీ చేశారు.

ప్రశ్న: "ఈ కింది విషయాన్ని గురించి మీ అభిప్రాయమేమిటి?

ఒక విద్యావున్న వివాహితుడు తన తన ఇంకా కొంచెం పిల్లలు కలిగితే తన బాధలు హెచ్చు కాగలవని భయపడుతున్నాడు ఈ బాధలవల్ల ఆందోళనల వల్ల తన ఆరోగ్యం చెడిపోగలదని అతడు భయపడుతున్నాడు తరచుగా కాన్పు రావడంవల్ల తన ఆరోగ్యం పరిపూర్ణం చెడిపోగలదని అతడు భయపడుతున్నాడు

తల్లికి కాన్పుకు కాన్పుకు మధ్య తగినంత వ్యవధి వుండి అమె ఆరోగ్యం చెడకుండా వుండ నికిగాను పైన పేర్కొనబడిన పద్ధతులను వుపయోగించి వారు కాన్పుకు కాన్పుకు మధ్య వ్యవధిని పొడిగించవచ్చునా

"ఈ ప్రశ్నను మేము పరిశీలించాము. ఇస్లాం ధర్మశాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం పై ప్రశ్నలో సూచించిన పద్ధతిలో గర్భనిరోధక పద్ధతులను అవలంబించవచ్చు వుదాహరణకు వీర్యం గర్భాశయంలోకి చొరనివ్వకుండా చేసే పద్ధతులను భార్య అవలంబించవచ్చు

"అసలు సిద్ధాంత పరంగా తన భార్య సమ్మతిలేకుండా ఎ పురుషుడు గర్భనిరోధక విధానాలు అవలంబించరాదని. అలాగే ఏ స్త్రీ తన భర్త సమ్మతిలేకుండా తన గర్భాశయాన్ని మూసివేయరాదని.

అయితే, తనకు వున్నపిల్ల కాకు వుండాలన్న కాలాన్నిబట్టి చెడిపోగలదని భర్త భయ

(మిగతా 5 వ పేజీలో)



అవును, వీరంతా ఆనందంగా వున్నారు పేరు బడసిన ఉపాధ్యాయుడు, సేల్స్‌మన్ అయిన పోర్‌మన్ చురుకైన లేడీ సూపరింటెండెంట్ వీళ్లందరూ హాయిగా వున్నారు తమ జీవితాల్లో భద్రత, సంతోషమ్ కోరి, కుటుంబాలను పరిమితం చేసుకున్నారు. యువ దంపతుల ఆనందానికి కారణం వారికు స్తోమత కలిగేవరకు పిల్లలు వద్దని వారు తీసుకున్న నిర్ణయమే

కుటుంబ నియంత్రణ మూలంగా కష్టాలు దూరమయ్యాయి, వారికి భద్రత లభించింది.

కుటుంబ నియంత్రణకు ధన్యవాదాలు

మీరుకూడా ఆనందంగా వుండాలన్నా మీకు ఆరోగ్యం కలగాలేగాని కుటుంబ నియంత్రణ మార్గం వుండనేవుంది కుటుంబ నియంత్రణ కేంద్రాల్లో, మీ కుటుంబాన్ని పరిమితం చేసుకోవడం విషయమై ఉచిత సహాయమ్మ సలహాలు లభిస్తాయి ఈ కేంద్రాలు దేశమంతటా వున్నాయి. వీటిగుర్తు ఎర్ర త్రికోణము

మీకు, మీ పిల్లలకు న్యాయం చేకూర్చటానికి మీరు సుఖ సంతోషాలతో బ్రతకటానికి కుటుంబనియంత్రణ అవలంబించండి ఆవిధంగా మీ దేశోన్నతికి తోడ్పడండి.

పరిమిత కుటుంబం
సుఖానికి మూలం
ఇద్దరు పిల్లలు చాలు

జనాభా పెరుగుదల: దాని పరిణామాలు

పెద్ద లేక చిన్న చేపను తింటుంది. ఈ విధంగా జీవుల ఆహారం లభించడంతోపాటు సంతానోత్పత్తి కూడా జరుగుతుంది. కాని భూమిపై కేవలం 400 కోట్ల మానవుల నివాసానికి ఇందుకు తిన్నంగా జరుగుతున్నది.

భూమిపై కోట్లకొలది మానవాళి వృద్ధి పొందడానికి అనేక లక్షల సంవత్సరాలు పట్టింది. భూమిపై మానవాళి వృద్ధి పొందడం ప్రారంభించిన మొదటి పది లక్షల సంవత్సరాలలో ప్రపంచ జనాభా వంద కోట్లకు పెరిగింది. ఆ తరువాత వంద సంవత్సరాల కాలంలో రెండు వందల కోట్లకు ప్రపంచ జనాభా హెచ్చింది. కాని కడచిన 32 సంవత్సరాల కాలంలో అంటే 1967 సంవత్సరం వరకు మరి వంద కోట్లకు జనాభా సంఖ్య హెచ్చింది. కడచిన 96 కోట్ల మేరకు మాత్రమే వుండగలదని అదే విధంగా జనాభా సంఖ్య త్వరితంగా తగ్గించనట్లయితే 96 కోట్ల 80 లక్షల మేరకు మాత్రమే వుండగలదని శాస్త్రజ్ఞులు అంచనా వేశారు.

ప్రస్తుతం మనదేశ జనాభా 60 కోట్లు. 60 కోటి ప్రజలకే తగిన ఆహారాన్ని మనం కూర్చలేకపోతుండగా, జనాభా సంఖ్య హెచ్చితే వారికి ఆహారాన్ని ఏ విధంగా మనం కూర్చడం సాధ్యం? గత 16 సంవత్సరాలుగా మన ఆహారోత్పత్తి 130 లక్షల టన్నులకు హెచ్చినప్పటికీ, జనాభా సంఖ్య ఇందుకు రెట్టింపు వున్నందున ఉత్పత్తి అయిన ఆహారం ప్రజల కనీస అవసరాలకు చాలడం లేదు.

పెరుగుతున్న జనాభాకు ఆహారం ఏవిధంగా సమకూర్చాలి? మనకు మనతోటే పోటీ. దాదాపు దేశజనాభా తగ్గాలి. జనాభా పెరుగుదల నిశ్చయంగా కానవస్తుంటే ఆహారోత్పత్తుల పెరుగుదల అనిశ్చితంగా వున్నది. ఆహారంలేక మలమల మాడుతున్నప్పుడు, దేశ జనాభాను హెచ్చించడంలో న్యాయం లేదు. ఆకలితో అలమటించేకన్నా జనాభా సంఖ్యను తగ్గించడమే శ్రేయస్కరం.

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహారోత్పత్తులను పెంచడం అసాధ్యం. ఇందువల్ల ప్రతివారు జనాభా తగ్గించుకుని కుటుంబనియంత్రణ పాటించడం అవసరం. పరిమిత కుటుంబాలు అభివృద్ధికి పొలిదాయకాలు. పరిమితంగా సంతానం వున్న పక్షంలో వారికి సరియైన ఆహారం, విద్య సమకూర్చడం సాధ్యమౌతుంది. స్వకమైన ఆహారం, విద్య సమకూర్చలేనప్పుడు అనవసరంగా సంతానం ఎందుకు?

కుటుంబ నియంత్రణకు అనేక మార్గాలున్నాయి. శస్త్ర చికిత్స చేసుకోనవచ్చు లేదా లూప్‌లను మందు బిళ్ళలను వాడవచ్చు. అయితే ఏ పద్ధతి అనుసరించాలన్న విషయం దేశంలోని 18 కోట్ల వయోజనులపై ఆధారపడి వున్నది. అంటే దేశ సౌభాగ్యం కొనసం. తమ పిల్లల క్షేమం కొనం తమ కుటుంబాలను పరిమితం చేసుకోనేటవకాశం కొమ్మిచికోట్ల దంపతుల కివ్వడం జరిగింది. దంపతులలో కనీసం 60 శాతమైనా కుటుంబ నియంత్రణను ఆచరణలో పెట్టినట్లయితే పది సంవత్సరాల కాలంలో జనాభా సంఖ్య వేయి మందికి 21 మంది చొప్పున తగ్గి పోతుంది.

కుటుంబ నియంత్రణను అమలుజరపనిచో మనం ఎన్నో అర్థాలను ఎదుర్కొనవలసివుంది. పరిస్థితి మరింతగా విషమిస్తుంది. తద్వారా మనం చేయగలిగింది కూడా ఏమీ వుండదు.

ప్రస్తుత పరిస్థితులలో పరిమిత కుటుంబం అనేదిదాయకం. ఇందుకు ప్రభుత్వం కూడా ఎన్నో విధాల తోడ్పడుతుంది. ప్రజలు ఈ అవకాశాలను వినియోగించుకోవడ ఇచ్చిన లేదా ముగ్గురు పిల్లలకన్న తమ కుటుంబాన్ని పరిమితం చేసుకొని దేశశ్రేయస్సుకు తోడ్పడడం అవసరం.

జనాభా పెరుగుదల కలిస్తున్న చిక్కులు

"మన జనాభా 60 కోట్లు దాటింది. మనం పిల్లలను గురి కాదగుచు కుంటే తప్ప ఈ హెచ్చరికను మనం నిర్లక్ష్యం చేయలేమని డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ మన జనాభా సమస్యను గురించి హెచ్చరించారు.

మన జనాభాలో అసాధారణమైన పెరుగుదలకు ప్రధాన కారణం విపరీతంగా పిల్లలు పుట్టడం కాదు మృత్యువుపై వారు దులపెమనం సాధించిన విజయమే. ఇందుకు కారణం. అంటువ్యాధులను అదుపులో పెడుతుండడం వల్ల ఆరోగ్యపదుపాయాలను పెంపొందించడం వల్ల 1951 లో మరణాల రేటు వెయ్యికి 27 వుంటే ఇప్పుడు పదహారుకు తగ్గింది. జనాల రేటు మాత్రం అలాగే వుంది. నిగుకు అయుఃప్రమాణం 1950 లో 32 సంవత్సరాలుంటే, 1966 లో 50 సంవత్సరాలకు పెరిగింది. అంటే మన జనాభా ప్రతిరోజు విపరీతంగా పెరుగుతున్నదన్న మాట. ఇందువల్ల ఏడాదికి రెండుకోట్ల మంది జన్మిస్తూ వుంటే, 80 లక్షల మంది మరణిస్తున్నారు. ఇందువల్ల సాలినా మన జనాభా కోటి 20 లక్షల వంతున పెరుగుతున్నది.

దీని పరిణామం స్పష్టమే. పంచవర్ష ప్రణాళికల ద్వారా మన ప్రజల జీవన ప్రమాణం పెంచడానికి మనం చేస్తున్న కృషి చాలా వరకు వ్యర్థమౌతున్నది.

వివిధ అభివృద్ధి రంగాలలో మన విజయాలు గమనార్హమైనవి. 1951 లో మన ఆహార ధాన్యోత్పత్తి 55 మిలియన్ టన్నులుకాగా వుంటే 1965లో 72 మిలియన్ల టన్నులకు పెరిగింది. దానికివిపరీతంగా పెరుగుతున్న మన జనాభాపల్ల 1950-51లో ప్రతి వ్యక్తికి లభించే ఆహారం 12.8 కిలోగ్రాములు నుండి 1965-66లో 12.4 కిలోగ్రాములకంటిగిపోయింది.

ప్రథమ పంచవర్ష ప్రణాళిక నాటికి మన నిరుద్యోగులసంఖ్య 3.05మిలియన్లనుండేది. మూడవ ప్రణాళికాంతానికి 31 లక్షల ఉద్యోగాలు సృష్టించినప్పటికీ, నిరుద్యోగులసంఖ్య ఇంకా కోటి వుంది.

ఈ విధంగా జనాభా పెరుగుదల అభివృద్ధి కార్యక్రమాలనేకాక, సమాజానికి, కుటుంబానికి, వ్యక్తికి కూడా ఎంతో నష్టం కలిగిస్తున్నది. మన ప్రధాని మాటలలో చెప్పాలంటే, "జనాభా పెరుగుదలను అరికట్టకుండా ప్రణాళికలను అమలుపరచడం వరద నీటిలో ఇళ్ళు కట్టడం వంటిదే".

మన ప్రజలకు సంపూర్ణ జీవితం ప్రసాదించడానికి మన ఆరోగ్య ఎత్తుకాలు వుద్దేశమైనాయి. ఇందువల్ల మరణాల రేటు మరింత తగ్గుతుంది. జనాభామరింతగా పెరుగుతుంది. మరి ఇందుకు ఏమి చేయాలి? జనాల సంఖ్యను తగ్గించడమే ఇందుకు మార్గం. అంటే పిల్లలు అసలు పుట్టకూడదని కాదు. ఎందరికి మనం సరైన జీవన సౌకర్యాలు కలిగించగలమో అంత మందినే కనడం మంచిది. ఇందువల్ల ఆయా కుటుంబమే కాక, దేశమే బాగుపడుతుంది.

డాక్టర్ దీపక్ భాటియా

(కుటుంబనియంత్రణ పథకం కమిషనర్)

ఈ జనాభా ప్రభావాన్ని మనం ప్రధానంగా గమనించాలి. జనాభా సమస్య అంటే మనం అర్థికంగా ఎంత అభివృద్ధి అయినా, ప్రజలందరికి కావలసినవి తగినంతగా లభించవన్నమాట.

తత్ఫలితంగా వచ్చే పది సంవత్సరాలలో లక్షలాది ప్రజలు ఉపాధిలేక వుద్యోగవలసి రావచ్చు. నిరుద్యోగ సమస్య తీవ్రతరం కావచ్చు. లక్షలాది కాలకాలికులకు విద్యా సౌకర్యాలు దొరకపోవచ్చు. అదే జరిగి నప్పుడు అప్పటికి మనం చేయగలిగింది ఏమీ వుండదు.

ఈ కింది అంశాలు చూస్తే మనం ఎదుర్కొనబోయే క్లిష్టపరిస్థితి అర్థమవుతుంది:

మన జనాభా 50 కోట్ల కంటే అధికంగా వుంది. ప్రతి సంవత్సరం 50 వేల మంది కంటే హెచ్చు శిశువులు జన్మిస్తున్నారు. ప్రతి సంవత్సరం మన జనాభా 1.2 కోట్లు పెరుగుతున్నది. 1966 నాటికి మన జనాభా 50 కోట్లు పెరగడానికి వేలకొలది సంవత్సరాలు పట్టింది కాని, ఇప్పటి పెరుగుదల రేటు ప్రకారం మన జనాభా వచ్చే 28 సంవత్సరాలలో రెట్టింపు కాగలదు.

మన జనాభా అసాధారణమైన పెరుగుదలకు ప్రధాన కారణం విపరీతంగా పిల్లలు పుట్టడం కాదు మృత్యువుపై వారు దులపెమనం సాధించిన విజయమే. ఇందుకు కారణం. అంటువ్యాధులను అదుపులో పెడుతుండడం వల్ల ఆరోగ్యపదుపాయాలను పెంపొందించడం వల్ల 1951 లో మరణాల రేటు వెయ్యికి 27 వుంటే ఇప్పుడు పదహారుకు తగ్గింది. జనాల రేటు మాత్రం అలాగే వుంది. నిగుకు అయుఃప్రమాణం 1950 లో 32 సంవత్సరాలుంటే, 1966 లో 50 సంవత్సరాలకు పెరిగింది. అంటే మన జనాభా ప్రతిరోజు విపరీతంగా పెరుగుతున్నదన్న మాట. ఇందువల్ల ఏడాదికి రెండుకోట్ల మంది జన్మిస్తూ వుంటే, 80 లక్షల మంది మరణిస్తున్నారు. ఇందువల్ల సాలినా మన జనాభా కోటి 20 లక్షల వంతున పెరుగుతున్నది.

దీని పరిణామం స్పష్టమే. పంచవర్ష ప్రణాళికల ద్వారా మన ప్రజల జీవన ప్రమాణం పెంచడానికి మనం చేస్తున్న కృషి చాలా వరకు వ్యర్థమౌతున్నది.

వివిధ అభివృద్ధి రంగాలలో మన విజయాలు గమనార్హమైనవి. 1951-52లో మన ఆహార ధాన్యోత్పత్తి 55 మిలియన్ టన్నులకు వుంటే 1965లో 72 మిలియన్ల టన్నులకు పెరిగింది. దానికివిపరీతంగా పెరుగుతున్న మన జనాభాపల్ల 1950-51లో ప్రతి వ్యక్తికి లభించే ఆహారం 12.8 కిలోగ్రాముల నుండి 1965-66లో 12.4 కిలోగ్రాములకంటిగిపోయింది.

ప్రథమ పంచవర్ష ప్రణాళిక నాటికి మన నిరుద్యోగులసంఖ్య 3.05మిలియన్లనుండేది. మూడవ ప్రణాళికాంతానికి 31 లక్షల ఉద్యోగాలు సృష్టించినప్పటికీ, నిరుద్యోగులసంఖ్య ఇంకా కోటి వుంది.

ఈ విధంగా జనాభా పెరుగుదల అభివృద్ధి కార్యక్రమాలనేకాక, సమాజానికి, కుటుంబానికి, వ్యక్తికి కూడా ఎంతో నష్టం కలిగిస్తున్నది. మన ప్రధాని మాటలలో చెప్పాలంటే, "జనాభా పెరుగుదలను అరికట్టకుండా ప్రణాళికలను అమలుపరచడం వరద నీటిలో ఇళ్ళు కట్టడం వంటిదే".

మన ప్రజలకు సంపూర్ణ జీవితం ప్రసాదించడానికి మన ఆరోగ్య ఎత్తుకాలు వుద్దేశమైనాయి. ఇందువల్ల మరణాల రేటు మరింత తగ్గుతుంది. జనాభామరింతగా పెరుగుతుంది. మరి ఇందుకు ఏమి చేయాలి? జనాల సంఖ్యను తగ్గించడమే ఇందుకు మార్గం. అంటే పిల్లలు అసలు పుట్టకూడదని కాదు. ఎందరికి మనం సరైన జీవన సౌకర్యాలు కలిగించగలమో అంత మందినే కనడం మంచిది. ఇందువల్ల ఆయా కుటుంబమే కాక, దేశమే బాగుపడుతుంది.

ఇస్లాం మత సుముఖత్వం

(4 వ పేజీ తరువాయి)

పడితే, అతడు భార్య అనుమతిలేకుండానే గర్భనిరోధక పద్ధతులను అనుసరించవచ్చు. ఉదాహరణకు, అతడు దూరదేశం పోయే ముందు తనకు బిడ్డలు కలిగితే, వారు తాను లేనంతసేపటిదాకా కలిగి భయపడినప్పుడు అలాంటి సమయంలో అతడు గర్భనిరోధక పద్ధతులను భార్య అనుమతిలేకుండానే అనుసరించవచ్చు.

"తనకు అలా చేయడానికి తగిన్ని కారణాలు వున్నవని భార్య భావిస్తే, భర్త అనుమతి లేకుండానే అమలు గర్భనిరోధక యీన్ని మూసివేసే పద్ధతులను అవలంబించవచ్చునని ఇటీవలి ధర్మశాస్త్ర నిర్ణయాలు వారిని కుటుంబాలకు పాలనా సౌకర్యం కలిగించండానికి భార్యాభర్తలు పరస్పరానుమతితో గర్భనిరోధక యీన్ని మూసివేసే పద్ధతులను అవలంబించవచ్చునని దాన్నిబట్టి తెలుస్తున్నది.

(1966-70 నాటి తృతీయ ప్రణాళికలో కుటుంబ నియంత్రణను గురించి పాకిస్తాన్ ప్రభుత్వ ఆరోగ్య శాఖ పేర్కొన్న పథకం నుంచి ఉలేఖించ)

సంక్షేమ సాధనకు కుటుంబనియంత్రణ

(4 వ పేజీ తరువాయి)

స్తుంది. ఆదికాక చదువు చెప్పించడం ఈ రోజులలో అదికవ్యయంతో కూడుకొన్నదిగా తయారవుతున్నది. విద్యావంతులైన తల్లిదండ్రులకు కుటుంబ నియంత్రణ గురించి వేరే ప్రచారం చేయవలసినంత అవసరం లేదు. సహజంగా వారు ఇద్దరు, ముగ్గురు పిల్లల కంటే ఎక్కువమందిని కోరుకోరు.

శ్రీమంతులు ఎవరు దగ్గరి కాన్పులను కోరుకోరు. కాన్పులమధ్య ఎక్కువ వ్యవధి ఉండాలనేకోరుకుంటారు మాతృత్వ కాన్పుల మధ్య కనీసం నాలుగు సంవత్సరాల వ్యవధి అవసరమనేది. తల్లి తన శిశువు కనీసం రెండేళ్ళయినా తన పాలను ఇచ్చి పెంచాలి. పిల్లల్ని ఇంకొక రెండేళ్ళకు మరొక సంతానాన్ని కనే నిమిత్తం ఆలోచించాలి. ఆర్థికపరంగా కుటుంబానికి అనుకూల దినాలు విపత్తి దినాలకు పూర్వీకులు ఆచరించే పద్ధతులు శిశుజననాలకు విరోధించడానికి పనికొచ్చేటంగా ఉద్దేశించినవే. అవి పూర్తిగా అధారపడదగిన పద్ధతులు కాకున్నా తప్పక కొంతమేరకు చక్కగా పనిచేస్తాయి. ఈ రోజులలో ప్రతి గ్రామంలో పంచాయతీ లున్నాయి. గ్రామ పంచాయతీల ద్వారా కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని విరివిగా చేయాలి. యువతరం వారిని అదికంగా ఆకర్షించాలి.

డాక్టరు బూర్గుల రామకృష్ణరావు సేవలు

జడచర్లలో సంస్మృతి

జడచర్ల, సెప్టెంబరు 24— స్థానిక విద్యా సమితి పురజనులు, కళాశాల పాఠ్యయులు విద్యార్థులు తరపున విద్యా సమితి స్థానాధ్యక్షులు డాక్టరు రామకృష్ణరావు మృతికి ఇటీవల కళాశాలావరణంలో సంతాపసభ జరిగింది. విద్యాసమితి కార్యదర్శి శ్రీ కేశవులు సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు సదాశివరావు, రంగారావు, విశ్వనాథం, కె. వి. రెడ్డి విద్యాసాగర్, వరహారావు, అళక్క ప్రభృతులు డాక్టరు రామకృష్ణరావు బహుముఖ సేవల గురించి ఉపన్యసించారు. శ్రీయుతులు విద్యాసాగరేశ్వర్, డి. రామిరెడ్డి, సత్యనారాయణగౌడ్ డాక్టర్ బూర్గులను గురించి స్వీయకవితలను చదివారు.

స్థానిక అర్బన్ సైన్సు కళాశాల విద్యార్థి సంఘం కళాశాల విద్యాసమితి స్థానాధ్యక్షులు, అధ్యక్షులు అయిన డాక్టరు బూర్గుల రామకృష్ణరావు నిర్యాణానికి సంతాపసూచకంగా సభ జరిపి ఏకగ్రీవంగా సంతాప తీర్మానం చేసింది. సభకు ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మణ స్వామి అధ్యక్షత వహించారు. ఆంధ్రోపన్యాసకులు శ్రీ విద్యాసాగరేశర్మ ప్రసంగించారు. విద్యార్థి సంఘం అధ్యక్షులు శ్రీ టి. శంభులింగం సంతాప తీర్మానం చదివారు.

స్థానిక ప్రాచ్య కళాశాల అధ్యాపకవర్గం విద్యార్థులు డాక్టరు బూర్గుల రామకృష్ణరావు నిర్యాణ సభ తమ గాఢ సంతాపాన్ని వ్యక్తంచేశారు. సభకు ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మీ స్వామి అధ్యక్షత వహించారు. కళాశాల సంస్కృతోపన్యాసకులు శ్రీ హరిహరనాథ్, ఆంధ్రోపన్యాసకులు శ్రీయుతులు వరవరరావు, గోపాలరెడ్డి శ్రీరామకృష్ణారావు సాహిత్య రాజకీయ సాంస్కృతిక రంగాలలో చేసిన కృషిని ప్రస్తుతించారు. విద్యార్థులు కూడ ప్రసంగించారు.

విజయవాడ

విజయవాడ, సెప్టెంబరు 24— స్థానిక దుర్గా కాపరేటివ్ అర్బన్ బ్యాంకి పాలక వర్గంవారు మొన్న సమావేశమై ఆంధ్రోద్యమ నాయకుడు ఇటీవల భాషాప్రాతిపదిక మాజీ గవర్నరు డాక్టరు బూర్గుల రామకృష్ణరావు మృతికి గాఢ సంతాపం తెలియజేస్తూ తీర్మానించారు.

వరకు గల ఎకింగ్ జరుపవలసిన కుటుంబ నియంత్రణ శిబిరం మూసివేయబడింది 18 వ తేదీన పంచాయతీ సమితి అధ్యక్షుల సమితి పాలికా పాఠశాల భవనంలో నిర్వహించారు. బ్లాకు డవలెప్‌మెంటు అధికారి శ్రీ జె. ఏ. గురువులు, ఎస్టేటుదారికాకులు, గ్రామపెద్దలు, పంచాయతీ సమితిలోకొత్తగా ఎన్నికైన సభ్యులు పాల్గొన్నారు. బందరు మొబైల్ యూనిట్‌కు చెందిన డాక్టరు వి. వెంకటేశ్వరరావు మరియు నూరు, సర్జరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్లు డాక్టరు టి. చంద్రమౌళి, డాక్టరు వి. పాండురంగారావు వారి సిబ్బంది శిబిరాన్ని నిర్వహించారు. 56 మంది కి పేషకమీ శస్త్ర చికిత్సలు జరిపారు. సమితి సభ్యులు శ్రీ అళ్ళ అప్పారావు, ఉపాధ్యాయులు శ్రీ మేకా విద్యుత్కుమార అప్పారావు, ఇతర పెద్దలు సిబ్బందిని అభినందించారు.

స్వర్గీయ సుబ్బారెడ్డికి ఆంధ్ర ప్రజల శ్రద్ధాంజలి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, సెప్టెంబరు 24— సుప్రసిద్ధ జాతీయవాది సహకారవేత్త ప్రజానాయకుడు దీక్షాశీలి. నెల్లూరుజిల్లా సహకార మార్కెటింగ్ సొసైటికి సుమారు రెండు దశాబ్దాలు అధ్యక్షులు అయిన రాష్ట్ర హోంశాఖ మంత్రి శ్రీ ఎ. ఏ. సుబ్బారెడ్డి దివంగతులైనందు చింతిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ నెల్లూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటి ఉద్యోగులు మొన్న తీర్మానించారు.

నెల్లూరు ప్రింటర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, శ్రేయోభిలాషి, ప్రజానాయకులు శ్రీ అనం చెంచు సుబ్బారెడ్డి మృతికి సానుభూతిగా మొన్న అసోసియేషన్ వారు సమావేశమై కుటుంబ సభ్యులకు సానుభూతి సందేశం తెలిపారు.

ఆంధ్ర రాజకీయాలలో పెనుతుపానువలె చెలరేగే వ్యక్తిత్వం కలిగి, రాజకీయాలలో ఉదయం పట్టుతో చేజుకోగల స్వభావం గల శ్రీ ఎ. ఏ. సుబ్బారెడ్డి మృతి నెల్లూరుకు, ఆంధ్రప్రదేశ్‌కు తీరని లోటు జనసంఘం నాయకులు, జాతీయసభ్యులు శ్రీ అన్నదాత మాధవరావు సానుభూతి తెలిపారు.

నెల్లూరులో 21వ తేదీన ఎ.ఏ. సుబ్బారెడ్డి భౌతిక కాయం ఊరేగింపులో అదుపు తప్పిన పొడవున జనసంఘం నాయకులు, జాతీయ సభ్యులు శ్రీ అన్నదాత మాధవరావు పాల్గొన్నారు.

వి. ఆర్. కళాశాల

వి. ఆర్. కళాశాల అధ్యక్షులు, ఉపాధ్యాయులు శ్రీ ఎ. ఏ. సుబ్బారెడ్డి మృతికి సంతాపం తెలుపుతూ ప్రార్థనలు ఘటించారు. ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డి గద్గద స్వరంతో మాట్లాడుతూ శ్రీ ఎ. ఏ. సుబ్బారెడ్డి కళాశాలకు, నెల్లూరు పట్టణానికి చేసిన సేవలను స్మరించారు. శ్రీ దర్శి రామమూర్తి కూడా మాట్లాడారు.

మంచిర్యాల

మంచిర్యాల, సెప్టెంబరు 24— ఇక్కడి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి శ్రీ ఎ. ఏ. సుబ్బారెడ్డి మృతికి సంతాప సభ జరిపి తమ గాఢ విచారాన్ని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. లక్ష్మారెడ్డి సంతాప సభ జరిపారు. విద్యార్థి సమితి అధ్యక్షులు శ్రీ ఆర్. సురేందర్ మంత్రి గారి జీవిత విశేషాలను తెలిపారు.

చలివేంద్రపాలెం

చలివేంద్రపాలెం, సెప్టెంబర్ 24— కార్యక్రమం ప్రకారం చలివేంద్రపాలెం పంచాయతీ 21వ తేదీ ఉదయం సమావేశం కావలసి వున్నది. సర్పంచి శ్రీ దేవిరెడ్డి వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన సమావేశమై ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి శ్రీ ఎ.ఏ. సుబ్బారెడ్డి మరణానికి తమ గాఢ సంతాపం తెలుపుతూ అయిదు నిమిషాలు మౌనప్రార్థన కావించారు. నాడు కార్యాలయం సెలవు దినంగా ప్రకటించి కార్యక్రమాలను మరుసటి రోజుకు వాయిదా వేశారు.

నూజివీడు

నూజివీడు, సెప్టెంబర్ 24. రాష్ట్రప్రభుత్వ

సామూహిక సంప్రదాయ నృత్య ప్రదర్శనలు

పాలకొల్లు గరల్స్ హైస్కూల్‌లో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పాలకొల్లు, సెప్టెంబరు 24— జాతీయ రామాయణ ఉత్సవాలు హైదరాబాదులోని భారతీయ విద్యాభవన్‌లో వారు ఇటీవల స్థానిక యువతి గరల్స్ హైస్కూలులో అఖిల ప్రపంచ సామూహిక సంప్రదాయంలో నృత్య ప్రదర్శన ఇచ్చారు.

ఆర్. రామారావు తబలా, సోలో, గ్రుప్ దరువులు, శ్రీ ఎల్. నరసింహారావు హిందూస్థానీ సంగీతం, శ్రీమతి ఆర్. లక్ష్మీబాయి డ్రీక్, కథక్, మణిపురి, దశావతారాలను శాస్త్రీయ హిందూస్థానీ సంప్రదాయ నృత్యాలతో తమ కళాపాటవం చూపారు.

ప్రధానోపాధ్యాయిని శ్రీమతి మేరీ లిడియా ఆధ్వర్యంలో విద్యార్థి విద్యార్థినులు వారిని యథోచితంగా సత్కరించారు.

ఏక పాత్రాభినయంలో పోటీలు

పాలకొల్లు, సెప్టెంబరు 24— నెహ్రూ జయంతి పురస్కరించుకొని స్థానిక నెహ్రూ పైండ్స్ యూనియన్ వారు పట్టే నవంబరు 14,15వ తేదీలలో ఏకపాత్రాభినయంలో పోటీలను జరపనున్నారు. పోటీలలో పాల్గొనదలిచినవారు పూర్తి వివరాలను దరఖాస్తు ఫారాలను పట్టే నెల 30వ తేదీలోపుగా వారికి పంపాలి.

శ్రీ బూర్గుల మృతికి సంతాపం

పాలకొల్లు, సెప్టెంబరు 24— డాక్టరు బూర్గుల రామకృష్ణారావు అకస్మిక మృతికి పాలకొల్లు అంతర్జాతీయ స్నేహ సాంస్కృతిక సంస్థ సభ్యులు తమ ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

అలెన్ బ్రదర్స్ కథల రెండు వేల చిన్న తరహా పిచుమర్తి రకం దాలలో అధిక భాగం మూతపడనట్లు తెలుస్తున్నది.

రాయ్యా సుబ్బారెడ్డి మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ సంతాప ప్రకటన చేశారు.

ఉయ్యూరు

ఉయ్యూరు శ్రీ శివరావుపేట్ అన్నదాతల సమితివారు 21 వ తేదీన శ్రీ శివరావుపేట్ అన్నదాతల సమావేశం జరిగి సమర్పించిన శ్రీ బూర్గుల రామకృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి శ్రీ ఎ. ఏ. సుబ్బారెడ్డి ప్రజల రక్షణకు శ్రీ బుర్రాలు మరణానికి చింతిస్తూ వారికుటుంబానికి తమసానుభూతిని తెలియచేస్తూ తీర్మానించారు.

కురుమద్దాలి

స్థానిక అప్పారి ప్రయివేటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థులు శ్రీ కొవాళ్ళ వెంకటకృష్ణయ్య అధ్యక్షతన సమావేశమై రాష్ట్ర హోంశాఖ మంత్రి శ్రీ ఎ. ఏ. సుబ్బారెడ్డి మృతికి సంతాపాన్ని వ్యక్తం చేశారు. సంతాప సూచకంగా పాఠశాలను మూసివేశారు.

కర్నూలు

కర్నూలు, సెప్టెంబరు 24— శ్రీ సుబ్బారెడ్డి మరణవార్త వినగానే కర్నూలు పట్టణంలో విషాదచ్ఛాయలు అలముకొన్నవి. ప్రభుత్వ భవనాలన్నింటిపై జాతీయ జెండాలను అవనతం చేశారు.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ లక్ష్మీకాంతరెడ్డి, పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీపాలాది

హోంశాఖమంత్రి శ్రీ ఎ.ఏ. సుబ్బారెడ్డి నిర్యాణవార్త తెలియగానే మూడివీడుపట్టణం విచారగ్రస్తమయింది. ఉదయం ధర అప్పారావు కళాశాలలో అధ్యాపకులు విద్యార్థులు సమావేశమై సభలో ప్రిన్సిపాల్ శ్రీ ఎర్రోజు మాధవాచార్యులు శ్రీ సుబ్బారెడ్డి నిశ్శబ్దవ్యక్తిత్వం, దేశ సేవాపరితను గురించి ఉపన్యసించారు.

శ్రీశైలం

శ్రీశైలం, సెప్టెంబర్ 24— శ్రీశైలక్షేత్రపాలకులు ఉన్నత పాఠశాలలో ఏ. ఏ. సుబ్బారెడ్డి మరణం సందర్భంగా సంతాపం జరిగినది. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. యాంజనేయాచార్యులు సుబ్బారెడ్డి త్యాగ విరతి, దీక్షశక్తి, పట్టుదలలను వర్ణించారు.

గ్రామ సేవకులు

ఉయ్యూరు, సెప్టెంబరు 24— ఆంధ్రప్రదేశ్ హోంశాఖమంత్రి అనం చెంచు సుబ్బారెడ్డి మృతికి ఆంధ్రప్రదేశ్ గ్రామ న్యాయ కార్యకర్తలు గ్రామ సేవికల సంఘం తరపున అధ్యక్షులు శ్రీ టి.ఎల్. బాబూరావు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మైసూరు

మైసూరు, సెప్టెంబరు 24— ఆంధ్ర మంత్రి శ్రీ ఎ. ఏ. సుబ్బారెడ్డి మరణానికి మైసూరు తెలుగువారు తమ సంతాపాన్ని వెలిబుచ్చారు. శ్రీ రెడ్డిగారి మరణానికి మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప తమ సంతాపాన్ని ప్రకటించారు.

గుంటూరు

గుంటూరు, సెప్టెంబరు 24— పట్టణ కాంగ్రెసు సమావేశం శ్రీ కె. వి. వెన్నయ్య కొత్త అధ్యక్షతన సమావేశమై శ్రీ ఎ. ఏ. సుబ్బారెడ్డి నిర్యాణంపట్ల సానుభూతి తీర్మానం చేసింది. అధ్యక్షులు, పలువురు సభ్యులు పరామర్శించిన ఆంధ్ర నాయకుని ప్రతిభా విశేషాలు గురించి ప్రశంసించారు.

"20 సంవత్సరాల కాంగ్రెసు పరిపాలన పేదల ప్రజాస్వామ్యం పరిపుష్టమవుతున్న తరుణంలో ఆంధ్ర ఏర్పాటులో నూతన అధ్యాయం ప్రారంభిస్తుండగా కాసున్న ముఖ్యమంత్రిగా కీర్తి గాంచుతున్న నెల్లూరు కేసరి ఉక్కుమనిషి శ్రీ అనెంచెంచు సుబ్బారెడ్డి అకాల మరణానికి పట్టణ జనసంఘం సర్వసభ్యులు విచారిస్తున్నారని వారికుటుంబ సభ్యులకు జనసంఘం సభ్యులు సానుభూతి వ్యక్తపరుస్తున్నారని" నగర పంచాయతీ కార్యదర్శి శ్రీ వనమా పూర్ణచంద్రరావు ప్రకటించారు.

విజయవాడ

విజయవాడ, సెప్టెంబరు 24— రామవరప్పాడులోని అప్పారి ప్రయివేటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానిక శ్రీ విద్యానికేతన్, మల్లికార్జున పేటలోని శ్రీ దానాంజనేయ సేవాదళంవారు రాష్ట్ర హోంమంత్రి శ్రీ సుబ్బారెడ్డిమృతికి సంతాప సభలు జరిపి తమ సానుభూతిని ప్రకటించారు.

హైదరాబాద్

హైదరాబాద్, సెప్టెంబరు 24— శ్రీ ఎ. ఏ. సుబ్బారెడ్డి మృతికి తమ తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ ఐ. పి. ఎస్, ఆఫీసర్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ పోలీసు గజెటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్‌లు సంతాప తీర్మానాలు చేశాయి.

ఆ కళాశాల విద్యార్థివారు విద్యార్థులు సమావేశమై ఒక సంతాప తీర్మానంచేశారు "ఆ" సాయంత్రం కళాశాల విద్యార్థులు కూడా సమావేశమై ఒకసంతాప తీర్మానం చేశారు.

పామర్రు

పామర్రు, సెప్టెంబరు 24— కృష్ణాజిల్లా పామర్రులో స్థానిక బట్టల వర్తక సంఘం వారు మొన్న పాయంత్రం శ్రీ కళారి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశమై రాష్ట్ర హోంశాఖ మంత్రి శ్రీ ఎ. ఏ. సుబ్బారెడ్డి మృతికి సంతాపం తెలియజేస్తూ తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా శ్రీ ఎ.ఏ. సుబ్బారెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలను ప్రస్తుతిస్తూ సంఘం అధ్యక్షులు శ్రీ దుగ్గిరాల రాధాకృష్ణారావు, శ్రీయుతులు పోలవరపు అప్పలస్వామి, దొప్పకట్ల కోటేశ్వరరావు, అబ్దుల్ కయ్యూం, యర్రం శెట్టి పూర్ణచంద్రరావు ప్రభృతులు ప్రసంగించారు.

స్థానిక ఉన్నత పాఠశాల

స్థానిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, వెయ్యిమంది విద్యార్థినీ విద్యార్థులు శ్రీ ఎ. ఏ. సుబ్బారెడ్డి మృతికి శ్రద్ధాంజలి ఘటించారు. జాతీయ పతాకను అవనతం చేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. రామకృష్ణయ్య అధ్యక్షతన సంతాప సభను జరిపారు. శ్రీ సుబ్బారెడ్డి గుణగణాల

మణిపూర్ రాజకీయ సంక్షోభం:

రాష్ట్రపతి ఎదుట తనబల ప్రదర్శనకు ఫ్రంట్ నిర్ణయం

తిరుగుబాటువాదులతో చర్చలకు ప్రతినిధిని పంపాలని ఢిల్లీకి ప్రదేశ్ కాంగ్రెసు టెలిగ్రాం

ఇంఫాల్, సెప్టెంబర్ 24—

మణిపూర్ అసెంబ్లీలో తమకుగల మెజారిటీని బుజాపుచేసే నిమిత్తం ప్రతిపక్షాల యునైటెడ్ లెజిస్లేచర్ ఫ్రంట్‌కు చెందిన 17 మంది సభ్యులు త్వరలో ఢిల్లీ వచ్చి రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్‌ను కలుసుకొననున్నారు.

మణిపూర్ అసెంబ్లీలో మొత్తం 32 మంది సభ్యులున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ప్రతిపక్షాన్ని అనుమతించవలసిందిగా కూడా వారు కేంద్ర ప్రభుత్వానాయకులకు విజ్ఞప్తిచేయాలని నిర్ణయించారు.

అయితే వారు ఢిల్లీ ఎప్పుడు సందర్శించనున్నారో ఇంతవరకు ప్రకటించలేదు.

హోం మంత్రితో మణిపూర్ విద్యామంత్రి చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24— మణిపూర్ విద్యాశాఖమంత్రి శ్రీ ఎల్. తంబిసింగ్ నిన్న హోం మంత్రి శ్రీ నందా, కాంగ్రెసు పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ సాదిక్ అలీలను విడిగా కలుసుకొని మణిపూర్‌లో ఏర్పడి రాజకీయ సంక్షోభాన్ని గురించి వివరించాడు.

కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి మణిపూర్ కాంగ్రెస్ టెలిగ్రాం

ఇంఫాల్, సెప్టెంబరు 24—రాష్ట్రంలో తాజా పరిస్థితిని గురించి తిరుగుబాటు కాంగ్రెసు వాదులతో చర్చలు జరిపే నిమిత్తం ఒక ప్రతినిధిని పంపవలసిందిగా కోరుతూ ఢిల్లీలోని కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి మణిపూర్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి వేరొక టెలిగ్రాం పంపారు.

మాజీ కాంగ్రెసు పార్లమెంటు సభ్యుడు శ్రీ రిషాంగ్‌బఖెంగతోమ తదితర నాయకులతోను ప్రతినిధులు చర్చలు కొనసాగించవలసి ఆ టెలిగ్రాంలో విన్నవించడం జరిగింది

మణిపూర్‌లో రాజకీయ పరిస్థితి అస్తవ్యస్తంగా వున్నదని. ఢిల్లీనుంచి ప్రతినిధిని పంపడంలో జాప్యం జరిగే పక్షంలో పరిస్థితి మరింతగా విషమించగలదని ఆ టెలిగ్రాంలో ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు.

క్రీడాభిరామం

జె. ఎస్. ఆర్. ఎమ్. మెమోరియల్ జిట్టుకు ప్రథమస్థానం

విజయవాడలో జరిగిన రోడ్డు రిలే ఫలితాలు

విజయవాడ, సెప్టెంబర్ 24— కృష్ణాజిల్లా స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యాన నే దీక్షగా రోడ్డురిలే పోటీలు నిర్వహించవలసినని. విజయవాడ సబ్ కలెక్టర్ శ్రీ పి. వి. రావు రిలే పోటీని ప్రారంభించారు. ఏకేతలకు అయన బహుమతులను పంచి పెట్టారు.

శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు ఉత్సవ తరుకు అధ్యక్షత వహించారు. శ్రీ పి. నాగభూషణం వందనసమర్పణ చేశారు.

రోడ్డు రిలే పోటీ ఫలితాలు: పురుషుల జట్టు:

మొదటి స్థానం: జె. ఎస్. ఆర్. ఎం. మెమోరియల్ జట్టు. ద్వితీయ స్థానం: రోడ్డు ట్రాన్స్‌పోర్టు రిక్రియేషన్ క్లబ్. తృతీయ స్థానం: పోలీసు జట్టు.

వాడర జట్టు: మొదటి స్థానం: ఎస్. కె. పి. వి. ఏ. హిందూ హైస్కూలు (గాంధీనగరం). ద్వితీయ స్థానం: యంగ్ ఇండియన్స్ జట్టు. తృతీయ స్థానం కె. ఎం వి. హిందూ హైస్కూలు.

విజయవాడలో ఎథెలెటిక్ పోటీలు

30 వ తేదీన ప్రారంభం

విజయవాడ, సెప్టెంబర్ 24 — కృష్ణాజిల్లా స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యాన విజయవాడలో 30 వ తేదీనుంచి ఓపెన్ ఎథెలెటిక్ పోటీలు నిర్వహించవలసినవి. నెహ్రూ పైదాన్ (పి. డబ్ల్యు. డి గ్రౌండ్)లో ఈ పోటీలు జరుగుతాయి.

పురుషులు, స్త్రీలు. సీనియర్. జూనియర్స్ కూడా ఈ పోటీలో పాల్గొనవచ్చు.

100 మీటర్లు. 400 మీటర్లు. 1500 మీటర్లు. 110 మీటర్ల హర్డిల్స్. షాట్‌పట్ (డిస్కస్ త్రో). లాంగ్ జంప్. హై జంప్. ట్రిపుల్ జంప్ పోల్‌వాల్ట్ మున్నగువాటిలో పోటీలు జరుగుతాయి.

ఎంట్రీలు 28 వ తేదీలోగా సెక్రటరీ జిల్లా పరిషత్ కాంప్ హౌస్, విజయవాడ అన్న చిరునామాకు పంపాలి

పోటీలలో పాల్గొనే జట్టుకుంది ఎంట్రీఫీజు వసూలుచేయడం జరిగదు.

వియత్నాం యుద్ధంలో తలదూర్చితే....

అణ్వాయుధ దాడి తప్పదని చైనాకు అమెరికా హెచ్చరిక

చికాగో సెప్టెంబర్ 24 — చైనా వియత్నాం యుద్ధంలో తలదూర్చితే దానిపై అణుబాంబు ప్రయోగం జరుగుతుందని అమెరికా పికింగ్‌కు హెచ్చరించినట్టు దక్షిణ డకోటాకు చెందిన రిపబ్లికన్ సెనెటర్ కార్ల్‌సంట్ నిన్న ఇక్కడి వెల్లడించారు.

అమెరికాచేసిన ఈ అణ్వస్త్ర ప్రయోగం హెచ్చరింపు ఎమ్మూన్ని రిపబ్లికన్ మహిళా సమావేశంలో ప్రసంగించడానికి ముందు నిన్న ఇక్కడి వర్తక ప్రముఖుల సమావేశంలో సెనెటర్ మంట్ వెలడించాడు

"చైనా కనుక ఈయుద్ధంలో తలదూర్చితే, మామూలుగా ఉపయోగిస్తున్న ఆయుధాలతో భూతలయుద్ధం జరగబోదని కమ్యూనిస్టు చైనాను దాలాకాలం క్రితమే అమెరికా హెచ్చరించింది" అని సెనెటరు వివరించాడు.

"ఆసియాలో పెద్ద ఎత్తున భూతల యుద్ధం జరగాలని మేము అభిలషించము అని ఆ దేశానికి తెలియజేశాము అయితే ఎవరైనా తోత్యం చేసుకొంటే మాత్రం. ఆ దేశంపై అణ్వస్త్రదాడి తప్పదు" అని ఆయన అన్నాడు

అయితే ఈ అణ్వస్త్ర యుద్ధ హెచ్చరిక చైనాకు ఎప్పుడు చేసినది ఎవరు ఈ హెచ్చరికను అందచేసారు మంటే వెల్లడించలేదు అయితే ఇది తాను ప్రముఖ వర్తకుల నుంచి విన్నట్టు మాత్రమే తెలియజేశాడు

వియత్నాం సమస్యపై జెనీవా సమావేశం

అమెరికా, బ్రిటన్‌ల ప్రతిపాదనకు సోవియెట్ విదేశాంగమంత్రి తిరస్కృతి

ఆయుధ సహాయంపై హనోయ్‌తో రష్యా ఒప్పందంపట్ల అమెరికా ప్రభుత్వం ఆందోళన

న్యూయార్క్, సెప్టెంబరు 24—

వియత్నాం యుద్ధాన్ని అంత మొందించడానికై చర్చలు జరుపడానికి జెనీవా సమావేశాన్ని ఏర్పాటుచేయాలనే అమెరికా ప్రతిపాదనను సోవియెట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో నిరాకరించారు.

జెనీవా సమావేశపు సహ అధ్యక్ష దేశమైన బ్రిటన్ విదేశాంగ మంత్రి జార్జి బ్రౌన్ చేసిన ప్రతిపాదనను కూడా రష్యా విదేశాంగ మంత్రి అంగీకరించలేదు. జార్జి బ్రౌన గ్రోమికోతో 74 నిముషాలసేపు సంప్రతించారు.

వియత్నాం సమస్యను చర్చించడానికి జెనీవా సమావేశాన్ని ఉపయోగించాలని జార్జిబ్రౌన్ కూడా నిన్న సోవియెట్ విదేశాంగ మంత్రి గ్రోమికోను కోరినా ఆయన ఈ ప్రతిపాదనను అంగీకరించలేదు ఇదే విషయమై సోమవారం నాడు గ్రోమికోను అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్ కలవనున్నారు అతిక్లిష్టమైన తన వాదాన్ని అనువరించి వియత్నాం సమస్యపై సోవియెట్ ప్రధానంగా రస్క్ సమావేశం ఎటువంటి అభివృద్ధిని సాధించలేదు.

నాటో అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రులకు సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్ ఇచ్చే విందులో కూడా ఈ అంశం ప్రస్తావనకు రావచ్చు. ఈ విందుకు ప్రత్యేకంగా ఆహ్వానించబడినారు కూడా ఏ లేదు. ఎవరు ఏ సమయాన్నైనా ప్రస్తావించవచ్చు.

సమితి జనరల్ అసెంబ్లీ 94 అంశాలతో కూడుకున్న అజెండాను ఆమోదించింది పశ్చిమ ఆసియా వివాదాన్ని అది ప్రధాన అంశంగా చర్చకు తీసుకొనగలదు.

దురాక్రమణ నిర్వచనాన్ని గురించి, అణు అయుధాల వాడకాన్ని గురించి సోవియెట్ యూనియన్ చేసిన రెండు ప్రతిపాదనలు కూడా వచ్చేవారం ఎదిరించబడుతాయి.

అక్టోబర్ మధ్యలో 122 సభ్య దేశాలు కల జనరల్ అసెంబ్లీ. పశ్చిమ ఆసియా వివాదంపై ఉపయుక్తమైన చర్చల స్థాయికి చేరుకోగలదు. తర్వాత జరిగే ప్రముఖ సంప్రదింపుల వార్షిక సమితిలో విదేశాంగ మంత్రులు ఇతర ప్రముఖులు పాల్గొంటారు.

సోవియెట్ విదేశాంగమంత్రి గ్రోమికో బ్రిటిష్ విదేశాంగమంత్రి జార్జి బ్రౌన్ ఎదుట తాము పశ్చిమ ఆసియా వివాదాన్ని కూడా చర్చించారు ఐక్యరాజ్యసమితి ద్వారానే ఈ వివాదానికి పరిష్కారాన్ని సాధించాలని అభిప్రాయానికి వారు వచ్చారు

అమెరికా ఆందోళన

వాషింగన్, సెప్టెంబర్ 24— ఉత్తర వియత్నాంకు ఆయుధ సహాయాన్ని హెచ్చించడానికి సోవియెట్ యూనియన్ తీసుకున్న నిర్ణయంపట్ల అమెరికా అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు.

వియత్నాంలో శాంతిసాధన అవకాశాలు తగ్గుతున్నాయని అమెరికా అధికారులు గ్రహిస్తున్నారు. మాస్కో హనోయికి అయుధ సహాయాన్ని హెచ్చించడానికి తీసుకున్న నిర్ణయంపై పేసిన ప్రశ్నలకు అమెరికా విదేశాంగ శాఖవారు సమాధానాలకు చెప్ప నిరాకరించారు. ఇది విదారకరమైన నిర్ణయమని వియత్నాం సమస్యను శాంతియుతంగా గౌరవప్రదంగా పరిష్కరించడానికి రష్యా జోక్యంపట్ల విశ్వాసం లేదని విదేశాంగశాఖ ప్రతినిధి పేర్కొన్నారు.

ఉ థాంట్ అభిప్రాయం

న్యూయార్క్, సెప్టెంబర్ 24— ఉత్తర వియత్నాంకు సోవియెట్ యూనియన్ అయుధ సహాయాన్ని అధికం చేయడానికి తీసుకున్న నిర్ణయం ఎట్టి ఆశ్చర్యాన్ని కల్గించడంలేదని ఉ థాంట్ అన్నారు. నాటో అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రులతో తాము జరిపే చర్చలు వల్లప్రదం కావచ్చనే ఆశ తాను అయన వ్యక్తంచేస్తాను.

ప్రధానమైన సంఘటన

మాస్కో, సెప్టెంబరు 24 — సోవియెట్ ఉత్తర వియత్నాంల మధ్య జరిగిన కొత్త ఒప్పందం ఉభయదేశాల సంబంధాలలో ప్రధానమైన సంఘటన అని సోవియెట్ ప్రధాని అలెక్సి కోసిగిన్ తెలిపారు.

సైనిక సామగ్రి సహాయ ఒప్పందంపై సంతకాలు జరిగిన సందర్భంలో ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గాన్ని ఆహ్వానిస్తూ, ఉత్తర వియత్నాం స్వాతంత్ర్య రక్షణకు తాము చేయగలినంత సహాయం తప్పక చేస్తామని సోవియెట్ ప్రధాని పత్రికలకు దురాక్రమణదారులు వారు జరిపే నేరాలకు ప్రతిఫలాన్ని పొందగలరని కోసిగిన్ అన్నారు.

ఉత్తర వియత్నాం ఉపప్రధాని లిఖాంగ్ ఎన్ హీ అమెరికా ఒక వైపు శాంతి సంప్రదింపులంటూ యుద్ధాన్ని విస్తరిస్తున్నదన్నాడు. అమెరికా సామ్రాజ్యవాదులు వియత్నాంను ఉత్తర వియత్నామీస్ తమ్ము చేయగలరని అయన తెలిపాడు.

జపాన్ ప్రధాని అభిప్రాయం

కౌలాలంపూర్, సెప్టెంబర్ 24 — వియత్నాంలో యుద్ధవిరమణకై సంప్రదింపులు ప్రారంభించడానికి అనుకూల పరిస్థితులను సృష్టించాలని జపాన్ ప్రధాని ఇసాకు సాటో ఇక్కడ సూచించాడు. పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ బలియమైన కోర్కెవుంటే వియత్నాంలో యుద్ధవిరమణను సాధించవచ్చని అయన అన్నాడు.

దక్షిణాఫ్రికాకు గెరిల్లా యుద్ధ ప్రమాదం

వాషింగ్టన్, సెప్టెంబర్ 24—దక్షిణ ఆఫ్రికాకు ప్రత్యక్షంగా గెరిల్లా యుద్ధ ప్రమాదం వచ్చింది. రొడీషియాలో కొన్ని పటణాలకు ఆఫ్రికన్ జాతీయ గెరిల్లా దళాల నుంచి మొన్న బాంబుల వచ్చునని అమెరికన్ న్యూస్ అండ్ వర్ల్డ్ రిపోర్టు పత్రిక వెల్లడించింది.

ఆఫ్రికన్ జాతీయులకు రష్యా, చైనాలు గెరిల్లా యుద్ధంలో శిక్షణ ఇచ్చినవని ఆ పత్రిక ఆరోపించింది.

సుశిక్షితులైన పాయువ దౌర్జన్య వాదులు దక్షిణ ఆఫ్రికాలోకి ఇప్పుడు ప్రవేశిస్తున్నారని ఆ పత్రిక వెల్లడించింది.

దక్షిణాఫ్రికా, రొడీషియా, అంగోలా మొజాంబిక్‌లలో అశాంతిపై చెందిన ఆఫ్రికనులకు గెరిల్లా యుద్ధంలో శిక్షణ యివ్వడానికి రిక్రూటు చేసుకొనడం జరిగి దని ఆ పత్రిక వెల్లడించింది. వీరికి ఆఫ్రికన్ జాతీయ ప్రముఖులు ఏర్పరిచిన దేశాలలో శిక్షణ యిస్తారు.

ఈ కార్యక్రమాన్ని కమ్యూనిస్టు దేశాలకు చెందిన ఏజెంట్లు నిర్వహిస్తున్నారని. వారికి ఇందుకు అవసరమైన ఆర్థిక సహాయం చేస్తున్నారని. ఆ పత్రిక ఆరోపించింది ఈజిప్టు. అల్జీరియా. టాంజానియాలుకూడా ఈకార్యక్రమానికి సహాయం చేస్తున్నాయని ఆ పత్రిక పేర్కొన్నది.

మూడు నాలుగు వేలమంది గెరిల్లాలు దక్షిణ ఆఫ్రికాలో ప్రవేశించవచ్చునని ఆ పత్రిక అంచనా.

అణ్వస్త్రాల ప్రయోగం నిషేధం ఒప్పందం

సమితి జనరల్ అసెంబ్లీలో రష్యా ప్రతిపాదన

న్యూయార్క్, సెప్టెంబర్ 24— అణ్వస్త్రాల ప్రయోగాన్ని నిషేధించేందుకు ఉద్దేశించిన ముసాయిదా ఒప్పందాన్ని రష్యా నిన్న సమితిలో ప్రతిపాదించింది.

సోవియెట్ విదేశాంగ మంత్రి గ్రోమికో ఈ ముసాయిదాను ప్రతిపాదించారు. సమితి జనరల్ అసెంబ్లీలో ఈ విషయం చేర్చాలని ఆయన కోరారు.

అణ స్త్రాలను ఉపయోగించకపోవడం, అణ్వస్త్రాలను ప్రయోగించగలమని ఇతర దేశాలను బెదరించకూడదని ఈఒప్పందంపై సంతకాలు చేసిన దేశాలు హామీనివ్వాలి

ఒప్పందంపై సంతకాలు చేసిన దేశాలు అణ్వస్త్ర ఉత్పత్తి విస్తరణకు కృషి చేయాలి. అదేసందర్భంగా ప్రస్తుతం వున్న అణ్వస్త్ర నిల్వలను నాశనం చేయాలంటే ఈ దేశాలు తీవ్ర కృషిచేయాలని అమెరికా యిదాలో కోరడం జరిగింది.

ఒప్పందం కాల పరిమితి లేకుండా అమలులో వుంటుంది.

దురాక్రమణ నిర్వచనం విరచించేందుకు రష్యా మరొక ముసాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించింది. ఇటీవల ప్రపంచంలో అనేక ప్రాంతాలలో జరిగిన దురాక్రమణ చర్యలవల్ల ఆ తీర్మానంలో రష్యా అందోళన వ్యక్తపరచింది.

జిల్లా రోడ్ల నిర్వహణ

రహదారులశాఖను అప్పగించాలని ముఖ్యమంత్రికి శాసనసభ్యుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 24—

ఆంధ్ర ప్రదేశ్‌లోని పెద్ద జిల్లా రోడ్ల నన్నింటిని, రోడ్లు, భవనాల శాఖ అజమాయిషీ కిందకు తెచ్చివేయాలని కోరుతూ డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు, శ్రీ కోన ప్రభాకరరావు, శ్రీమతి జయప్రద మొదలగు ఎనిమిది మంది శాసనసభ్యులు ఒక మెమొరాండంలో ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

పాధ్యమైనంత త్వరలో ఈ విషయాన్ని పరిశీలిస్తానని పెద్ద రోడ్లు బాగా నిర్వహించబడేటట్టు చూడగలనని ముఖ్యమంత్రి తమ లెజిస్లేచర్సుకు హామీ నిచ్చినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రంలోని రోడ్లు పంచాయతీ సమితులు జిల్లా పరిషత్తులు రోడ్లు భవనాల శాఖ వంటి వివిధ సంస్థల అజమాయిషీకింద వున్నవని కొన్ని రోడ్లు ఉభయ సంస్థల అజమాయిషీలో, అంటే జిల్లా పరిషత్తులు రహదార్లశాఖ అధినేతల్లో: కలవని శాసన సభ్యులు వివరించారు.

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మూడువిధాలుగా నిధులను సంపాదీ చేస్తున్నదని మెమొరాండంలో వివరించారు.

వివిధ సంస్థలకు నిధులను కేటాయించే మిశ్రమ ఎద్దతివల్ల రాష్ట్రంలో రోడ్ల నిర్వహణ సరిగా లేదని వారు అన్నారు

అంతేగాక, పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల అధిపత్యం క్రిందనున్న రోడ్లు ఎంత దుస్థితిలో వున్నవని. చాలా సంవత్సరాలుగా ఏవిధమైన రిపేరు జరగడం లేదని వివరించారు.

షేక్ అబ్దుల్లా

మెడికల్ ఇన్‌స్టిట్యూట్ నుంచి ఢిల్లీలోని బంగళాకు మార్పు

న్యూఢిల్లీ, సెప్టెంబర్24— నిర్బంధంలో వున్న షేక్ అబ్దుల్లాను అలిండియా మెడికల్ సైన్సెస్ ఇన్‌స్టిట్యూట్ నుంచి న్యూఢిల్లీ ప్రాంతంలోని కోట్లాఫిరోజ్‌షా ఒక బంగళాకు నిన్న మార్చారు.

అతిమాత్ర వ్యాధికి షేక్ అబ్దుల్లా మెడికల్ ఇన్‌స్టిట్యూట్‌లో చికిత్స పొందారు.

మూడు నెలల క్రితం షేక్ అబ్దుల్లాను కొడైకెనాల్ నుంచి ఇక్కడకు తీసుకొని రావడం జరిగింది.

రివ్యూటీ కమిషనర్ అనుమతిలేనిదే ఆస్పత్రి నుంచి బయటకు వెళ్లడానికి షేక్ అబ్దుల్లాను అనుమతింపడం జరగదని ఢిల్లీ రివ్యూటీ కమిషనర్ శ్రీ టి. ఎన్. కాండన్ నేడు పత్రికలవారికి తెలిపారు.

మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో పి.ఎస్.సి. చేరికకు షరతు

శ్రీ గోరే వివరణ

కటక్, సెప్టెంబర్ 24— మధ్యప్రదేశ్ సంయుక్త విధాయక్ దళ్ ప్రజా సోషలిస్టు పార్టీ మాదించిన కొన్ని ప్రత్యేక తన్యలను అమలు పరచడానికి అంగీకరించిన పక్షంలో తమ పార్టీ మంత్రివర్గంలో చేరగలదని అఖిల భారత ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్.ఎ. గోరే నిన్న ఇక్కడ వివరించారు.

తమ పార్టీ ప్రతిపాదించిన కార్యక్రమంలో కూలకమకాలపై గరిష్ఠ పరిమితిని విధించడం, లాభపాటి కాని తమకాలను రూపుమాపడం మున్నగునవి మినహాయించడం, అంతేగాక వారిగా వ్యవసాయ ఆదాయపు పన్నును విధించడం ముఖ్యమైన భాగాలుగా కలవని శ్రీ గోరే ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

మాజీ ఇంజనీరు శ్రీ ఎం.ఎల్. శాస్త్రి రిట్ దరఖాస్తు

హైకోర్టు అనుమతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 24—మాజీ ఇంజనీరు శ్రీ ఎం.ఎల్. శాస్త్రిపై ప్రభుత్వం తీసుకొన్న చర్యలను అన్నింటిని క్రోడీకరించి వేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కృష్ణారావు అయన రిట్ దరఖాస్తును అనుమతించారు.

చీఫ్ ఇంజనీరు చర్యా పత్రికి ప్రభుత్వం శ్రీ శాస్త్రి పెన్షన్‌లో 25 శాతం కోత విధిస్తూ. అయన పదవీవిరమణలో వున్న సంవత్సరాలలో జీతంకూడా అగ్గిందింది.

ఫార్గో

గేస్ మేంటిల్స్



ప్రకాశవంతమైన కాంతి కొరకు మరియు మన్నికైన ఉపయోగానికి

తయారు చేయువారు

ఫార్గో మేంటిల్ ప్రోడక్ట్స్,

38/40, సర్వోదయభవన్,

మార్వారోడ్, బొంబాయి—64 NB

TEL/ RPC 829

ట్రెయాన్స్ ట్రెయోఫేన్ దిట్టమైనది

మీ సరుకులను సంరక్షిస్తుంది

కంటికి నదరుగా ఇంపుగా ఉంటుంది

చెరిగిపోకుండా బాగా అచ్చువేయవచ్చు



విశిష్టమైన

TRAYONS ట్రెయాన్స్ ట్రెయోఫేన్

మీకు కావలసినది

మీ సరకులకు

మీ ప్యాకేజింగ్ అవసరాలకు అనుగుణ్యంగా ప్రత్యేకమైన ట్రెయోఫేన్ ఉంది...బట్టలకు, వాసన ద్రవ్యాలకు పప్పులకు సాదా ట్రెయోఫేన్, మర్ [illegible] పళ్ళకు మందులకు చెమ్మ ఎక్కని [illegible] సువాసన సెంట్లకు, బవుళిబట్టలకు రంగు ట్రెయోఫేను, టాపీలు మిఠాయిలకు ట్విస్టర్స్ ట్రెయోఫేను.

వ్యాపార వివరాలకు.

రెయాన్ ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్.,

61, శంభుదాస్ స్ట్రీటు, మద్రాసు-1.

ఫోను: 21641—తంతి ("సెలియారన్") CELYARN

బ్రాంచీలు: పో. బా నం. 253, శేలము.

పో. బా. నం. 154 మధురై, పో. బా. నం. 1372 కోయంబత్తూరు.

rl-4066

ఉచిత బహుమతులు పొందండి:

రాజమండ్రి గోదావరి పుష్కర ఎగ్జిబిషన్‌లో

చాంపియన్ పెన్

స్టాలు (నం. 9 - స్పెషలు) విజేత చాంపియన్ పెన్ కొన్న ప్రతి ఒక్కరికి ఒక ఇంకు ఫిల్లర్ ఒక బహుమతి కూపను ఇస్తాము. ఎగ్జిబిషన్ అందు రోజున సైజు డ్రా తీసి క్రింది బహుమతులు ఇవ్వబడును.

1. రాలీ సైకిలు
2. ఉషా కుట్టు మిషను
3. సోఫా కమ్ బెడ్
4. శ్రీ వెంకటేశ్వరస్వామి వెండి ఫోటో ఫ్రేము
5. స్టెయిన్ లెస్ స్టీలు నీళ్ళ డ్రమ్
6. కలకత్తా నిలువు చీర
7. పడక కుర్చీ
8. కుర్చీ
9. స్టెయిన్ లెస్ స్టీలు వాటర్ జగ్
10. చాంపియన్ మినిపెన్సు, బాల్ పాయింటు పెన్సు సెట్టు

పుష్కర ఎగ్జిబిషన్ వున్నంతవరకే మీకీ అవకాశమున్నది. ఇంత మంది అవకాశాన్ని పోగొట్టుకొనకండి: నేడే చాంపియన్ పెన్ స్టాల్లో పెన్నుకొని మీ బహుమతి కూపను పొందండి.

తయారుచేయువారు:

గుజరాత్ ఇండస్ట్రీస్ (పి) లిమిటెడ్

4-1-704 జామ్‌బాగ్ రోడ్, హైదరాబాద్.

KIRON

పాలసంచవద్ద బస్సు ప్రమాదం

ఒక బాలుని మరణం, 20 మందికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబర్24.కొత్తగూడెం, పాలపంచలమధ్య కొత్తగూడెం దిశ నుంచి భద్రాచలం వెడుతున్న ఒక ఆర్ టి.సి.బస్సు నేటి ఉదయం మనూరు ఎనిమిది గంటల సమయంలో బోల్తాపడగా ఒకబాలుడు మరణించాడు.

ఈ బస్సు పుష్కరయాత్రికుల్ని భద్రాచలం తీసుకువెడుతుండగా [illegible] దుర్ఘటన జరిగినట్టు 20 మంది ప్రయాణికులు గాయపడినట్టు సంవత్సరంనరవయస్సుగలబాలుడు వెనువెంటనే మరణించినట్టు ఇక్కడకు తెలియవచ్చింది.

భద్రాచలం నుంచి విజయవాడ వస్తున్న విజయవాడ డిపోకు చెందిన బస్సులో గాయపడిన వారిని ఎక్కించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చినట్టు తెలిసింది.

20 మంది ప్రయాణీకుల్లో కొంత మందికి బలమైన గాయాలు తగిలినట్టు చెప్పబడుతున్నది.

గుజరాత్ సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి శ్రీ బాబూభాయిపటేల్ సెప్టెంబర్ 23వతేదీన మాట్లాడుతూ పంకరజాతా సాగుండి చతుర్థ ప్రణాళిక అభివృద్ధికి మొత్తం దక్షిణ గుజరాత్ ప్రాంతానికి విస్తరించగలదని తెలియజేసినట్టు అహ్మదాబాద్ వార్త.

ఇండియాకు తిరిగి ఓటమి

ఏథెన్స్, సెప్టెంబర్ 24—నిన్న రాత్రి ఇక్కడ జరిగిన ఆసియన్ బాస్కెట్‌బాల్ కాన్ఫెరెన్స్ ఛాంపియన్‌షిప్‌లో ఇండియా జట్టుకు తిరిగి ఓటమి ఎదురయింది. ఫిలిప్పీన్స్ ఇండియా జట్టును 111-63 తేడాతో ఓడించింది.

మొత్తం పది దేశాలు ఈ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటున్నవి ఆట సగం గడిచే సరికి విజేతలైన ఫిలిప్పీన్స్ 53-26 స్కోరుతో ఆధిక్యంలో వున్నది.

పశ్చిమ మండలం రంజీ ట్రోఫీ

అహ్మదాబాద్, సెప్టెంబర్ 24— గుజరాత్ బొంబాయి జట్టుల మధ్య నిన్న ఇక్కడ ప్రారంభమైన పశ్చిమ మండలం రంజీ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్ మొదటి రోజు ఆట ముగిసేసరికి గుజరాత్ 252 పరుగులకు ఆలౌట్ అయింది.

ఆంధ్ర రోడ్లు భవనాల శాఖ

ఆధ్వర్యంలో ఇంజనీర్ల సమావేశం

విజయవాడ, సెప్టెంబర్ 24— ఆంధ్ర ప్రదేశ్ రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యాన ఇంజనీర్ల సమావేశం ఈ నెల 27 నుంచి 29 వరకు విజయవాడలో జరుగుతుంది.

ఈ సమావేశంలో రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్ల సమస్యలు, పదోన్నతులు, పదవీ విరమణ వయస్సు పెంపు, ఇతర సమస్యలు చర్చకు వస్తాయి.

ఈ సమావేశానికి ఆంధ్ర ప్రదేశ్ ఇంజనీర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. ఎస్. ఆర్. ఎస్. ప్రసాద్ అధ్యక్షత వహిస్తారు.

మీరవ పంటలకు ఇంతకుముందు లేని సరికొత్త రకమైన రక్షణ!



రోగోర్ మొట్టమొదటి భారతీయ సిస్టమిక్ క్రిమిసంహారిణి

రోగోర్, అనేక పంటలకు ఇంతకుముందు లేని సరికొత్త రకమైన రక్షణ నిస్తుంది. ఆకులు, నేల ద్వారా అది పీల్చుకోబడి మొక్క యొక్క పనరు ప్రవాహములోకి పోవును. అక్కడ అది రెండు వారములు వుంటుంది. ఈ సమయంలో మొక్క యొక్క పనరు క్రాగే ఏ పీడ క్రిములైనా నశిస్తాయి. రోగోర్ సురక్షితమైన క్రిమి సంహారిణి—మనుష్యులకు హానికరమైనది కాదు.

సూటా పైసన్ ఇండస్ట్రీస్ అత్యంత విస్తృతమై, అత్యధిక ప్రభావమైన క్రిమి సంహారిణులను చేయుదురని భారతీయ వ్యవసాయదారులు పూర్తిగా తెలిసిన విషయమే. భారతదేశములో రోగోర్‌ను తయారు చేయుటకు వారు క్రొత్త ఫ్యాక్టరీని నిర్మించారి.

రోగోర్ వాడండి—మొట్టమొదటి భారతీయ సిస్టమిక్ క్రిమి సంహారిణి—మీ మిరప పంటల మీద...అత్యధిక, మంచి ఫలితాలను పొందుదురని నిశ్చయపరచుకోండి.

ROGOR

Rogor is a registered trade mark of Montecatini, Milan, Italy.

తయారీదారులు రాలీస్ ఇండియా లిమిటెడ్ నుండి లభిస్తుంది

Printed and Published by K. L N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Narla Venkateswara Rao